ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
## స్టేట్ విజన్
STATE VISION
శనివారం 14-02-2026 పేజీలు : 16

జనగాం మున్సిపల్
## పోరు హోరాహోరి
చైర్మన్ ఎన్నికకు స్వతంత్రుల నిర్ణయమే కీలకం



2 పేజీలో...

ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందిపై దౌర్జన్యాలకు పాల్పడితే
## కఠిన చర్యలు



చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే తీవ్ర పరిణామాలు తప్పవు: డీజీపీ బి. శివధర్ రెడ్డి

3 పేజీలో...

# మేము ప్రజాస్వామికంగా వ్యవహరించాం

- ప్రతిపక్ష పార్టీలు వరుస ఓటములతో ఇబ్బందులు పడుతూ ఏదేదో మాట్లాడుతున్నారు
- హుస్నాబాద్ కాంగ్రెస్ విజయంతో మరింత సంక్షేమ అభివృద్ధి మౌలిక వసతులతో పనిచేస్తాం
- బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ లో విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 13 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరుపున గెలిచిన అభ్యర్థులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వీట్లు తినిపించి బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతంకి పైగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచారన్నారు. గెలిచిన వారందరికీ అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలు ఇచ్చిన తీర్పు తో మరింత బాధ్యత తో రెట్టింపు ఉత్సాహంతో ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.మొన్నటి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ,అంతకు ముందు ఉప ఎన్నికల్లో ఎలాంటి విజయం అందించారో ఇప్పుడు మున్సిపల్



ఎన్నికల్లో ఘన విజయం అందించారన్నారు.కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్న. తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

15 పేజీలో...

యూరియా పంపిణీలో
## గందరగోళం

- అధికారులను నిలదీసిన రైతులు.
- అనంతగిరి కోదాడ రహదారిపై రాస్తారోకో.
- గంట నుండి కొనసాగుతున్న రాస్తారోకో.
- పురుగుల మందు బాటిలతో నిరసన తెలుపుతున్న రైతులు.
- యూరియా ఇస్తారా మందు తాగి చావమంటారా అంటూ రైతులు ఆవేదన.

అనంతగిరి, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): ఖానాపురం గ్రామంలోని పిఎసిఎస్ కేంద్రంలో యూరియా పంపిణీ విషయంలో రైతులు ఆందోళనకు దిగారు. స్టాక్ వచ్చిన వెంటనే కేవలం ఒక్క నిమిషంలోనే 450 కట్టలు బుక్ అయిపోయాయని తెలిసి రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు."స్టాక్ పెట్టిన వెంటనే ఎలా అంత మొత్తం బుక్ అవుతుంది? నిజంగా రైతులకే అందుతున్నాయా?" అంటూ వారు ప్రశ్నించారు. యాప్ ద్వారా బుకింగ్ ప్రక్రియలో పారదర్శకత లేదని ఆరోపించారు. పిఎసిఎస్ సిబ్బంది ముందుగా పెద్ద రైతులకు సమాచారం ఇచ్చి వారితో బుక్ చేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సామాన్య రైతులకు ఒక ఈరియా కట్ట కూడా అందకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు... వ్యవసాయ అధికారులు రావాలంటూ రైతుల డిమాండ్ చేశారు.



# గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్

ఉట్నూర్: నాలుగు కిలోల గంజాయి పట్టివేత మోటార్ సైకిల్, రెండు సెల్ ఫోన్లు సీజ్, ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు ఉట్నూర్ సిఐ ఎం ప్రసాద్. ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ నందు ఉట్నూరు సిఐ ఎం.ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం ఈరోజు తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో విశ్వసనీయ సమాచారం మేరకు మార్కగూడ గ్రామపంచాయతీ నవగూడకు చెందిన కొడప రమేష్ అలియాస్ కొడప గంగు, కుంర గంగారం మరియు మార్కాపూర్ కొలంగూడకు చెందిన కుంరం కృష్ణ ముగ్గురు కలిసి నవగూడ నుండి ఒక మోటార్ సైకిల్ పై గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం అందింది. ఈ మేరకు సిఐ ఎం ప్రసాద్ ఇంద్రవెల్లి ఎస్ఐ ఈ సాయన్న, పోలీసులు ఇంద్రవెల్లి స్మశానవాటిక వద్ద వారి కోసం వేచి ఉండగా మధ్యాహ్నం సుమారు ఒంటిగంట ప్రాంతంలో వారు అక్కడికి చేరుకున్నారు. వారిని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద నుండి దాదాపు నాలుగు కిలోల గంజాయి, ఒక మోటార్ సైకిల్ మరియు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగింది. అనంతరం నిందితులను మరియు స్వాధీనం చేసిన ప్రాపర్టీని పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారి పై కేసు నమోదు



చేసి ఉట్నూర్ కోర్టుకు రిమాండ్ నిమిత్తం తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై ఈ సాయన్న పాల్గొన్నారు.

# జనగాం మున్సిపల్ పోరు హోరాహోరీ

## చైర్మన్ ఎన్నికకు స్వతంత్రుల నిర్ణయమే కీలకం

జనగామ ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర ) జనగామ పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పార్టీలు తన ప్రాబల్యాన్ని నేనా నేను అన్నట్లు ప్రదర్శించాయి అధికార కాంగ్రెస్ పార్టీకి తన కూటమితో కలుపుకొని 13 చోట్ల గెలవగా ప్రతిపక్ష బీఆర్ఎస్, 13 చోట్ల గెలవగా స్వతంత్ర అభ్యర్థులు నలుగురే చైర్మన్ ఎన్నికకు కీలకము అయ్యారు జనగామ మున్సిపాలిటీ గెలిచిన అభ్యర్థులు,

1 వ వార్డు (ఎస్టి జనరల్) సజ్జ దుర్గాప్రసాద్ (బిఆర్ఎస్)
2 వ వార్డు (ఎస్సీ జనరల్)రామగల విజయ్ (కాంగ్రెస్)
3 వ వార్డు(బీసీ మహిళ) బూడిద జ్యోతి (సిపిఎం)
4 వ వార్డు (బిసి మహిళ) మంత్రి సుమలత (కాంగ్రెస్)
5 వ వార్డు (ఎస్సీ జనరల్) మిద్దెపాక భాస్కర్ (స్వాతంత్ర)
6 వ వార్డు(బీసీ జనరల్) బుక్క భరద్వాజ్ (కాంగ్రెస్)
7 వ వార్డు(బీసీ మహిళ) సాజిద్ కమర్ ( బిఆర్ఎస్)
8 వ వార్డు(ఎస్సీ మహిళ) సందుపట్ల మంజుల (స్వాతంత్ర)
9 వ వార్డు (జనరల్ మహిళ) గుడిగంటి వెన్నెల (బిఆర్ఎస్)
10 వ వార్డు (ఎస్సీ మహిళ) నీరటి రజిని (కాంగ్రెస్)
11వ వార్డు (జనరల్ మహిళ) ఎనగందుల అనూష (బిఆర్ఎస్)
12వ వార్డ్ (జనరల్ మహిళ) వంగ ఉమా (కాంగ్రెస్)
13 వ వార్డు (జనరల్) పానుగంటి సువార్త (బిఆర్ఎస్)
14 వ వార్డు (జనరల్) తిరువెల్లా అండాలు (కాంగ్రెస్)
15 వ వార్డు (జనరల్) మారబోయిన పాండు (స్వతంత్ర)
16( జనరల్ మహిళ)కందుకుంట్ల సుశీల (కాంగ్రెస్)
17 (ఎస్సీ జనరల్)ఉడుగుల కిష్టయ్య (బిఆర్ఎస్)
18 వ వార్డు (బీసీ జనరల్ )గోపగాని సుగుణాకర్ (బిఆర్ఎస్)
19 వ వార్డు (జనరల్ మహిళ) దోర్నాల అనిత (కాంగ్రెస్)
20 వ వార్డు (బిసి మహిళ) దావేరా రమ (బిఆర్ఎస్)
21 వ వార్డు (జనరల్ మహిళ) మామిడాల రజిత (బిఆర్ఎస్)
22 వ వార్డు (జనరల్ మహిళ) కడకంచి శ్రీనివాస్ బాలామణి (కాంగ్రెస్)
23 వ వార్డు (జనరల్) భూష పర్వతాలు (స్వతంత్ర)
24 వ వార్డు( జనరల్ మహిళ) గంగరబోయిన అనిత (బిఆర్ఎస్)
25 వ వార్డు (బీసీ జనరల్) పాముకుంట్ల ప్రసాద్ (కాంగ్రెస్)
26 వ వార్డు (బీసీ జనరల్) చేవెళ్లి మధుసూదన్ (బిఆర్ఎస్)
27వ వార్డు (జనరల్) చెంచారపు కరుణాకర్ రెడ్డి (కాంగ్రెస్)
28 వ వార్డ్ (జనరల్ మహిళ) మహమ్మద్ ఫాతిమా (బిఆర్ఎస్)
29 వ వార్డు (బీసీ జనరల్) ముస్త్యాల మౌనిక (బిఆర్ఎస్)
30 వ వార్డు జనరల్ రామ్ నర్సింహారెడ్డి (కాంగ్రెస్) గెలుపొందారు, ప్రధాన పార్టీలు క్యాంపు రాజకీయాలకు దారితీసి స్వతంత్రుల మద్దతు కోసం ప్రయత్నిస్తున్నారు. ఎన్నికల లెక్కింపు ఎలక్షన్ జిల్లా అధికారి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయి, డిసిపి రాజమహేంద్ర నాయక్ ఆధ్వర్యంలో కౌంటింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మూడు అంచెల భద్రత ఏర్పాటు చేసి కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా బందోబస్తు నిర్వహించారు.

### ఖానాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికలో గెలుపొందిన అభ్యర్థుల జాబితా




ఖానాపూర్: ఖానాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికలో మొత్తం 12 వార్డులకుగాను గెలుపొందిన అభ్యర్థులు 1వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి గౌరై తిరుమల విజయం. 2వ వార్డ్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి రాజా గంగన్న విజయం. 3వ వార్డ్ స్వతంత్ర అభ్యర్థి సాజిదా బేగం విజయం 4వ వార్డ్ బీజేపీ అభ్యర్థి గుమ్ముల ఆనంది విజయం. 5వ వార్డు లో బీ ఆర్ ఎస్ అభ్యర్థి మెస పోశమ్మ విజయం. 6వ వార్డు బీ ఆర్ ఎస్ అభ్యర్థి సోహైల్ ఉస్సేన్ విజయం. 7వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి నిమ్మల రమేష్ విజయం. 8వ వార్డులో బీజేపీ అభ్యర్థి సత్యవతి విజయం. 9వ వార్డులో బీజేపీ అభ్యర్థి అంకం మౌనిక విజయం. 10వ వార్డులో బీజేపీ అభ్యర్థి సింధూజ విజయం. 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి చిన్నం సత్యనారాయణ విజయం. 12వ వార్డులో బీ ఆర్ ఎస్ అభ్యర్థి ఇందిరా విజయం. ఖానాపూర్ మున్సిపల్ 12 వార్డులలో గెలుపొందారు కాంగ్రెస్-03, బీజేపీ-04, బీ ఆర్ ఎస్-04 ఇతరులు-01 చొప్పున గెలుపొందారు.

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ...

బోధన్, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలో శుక్రవారం జరుపుతున్న కౌంటింగ్ భద్రత ఏర్పాట్ల ప్రక్రియను పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 బి.ఎన్.ఎస్.ఎస్ (గతంలో సెక్షన్ 144 కింద ) నిషేధ ఆజ్ఞలు విధించడం జరిగిందని దీని ప్రకారం ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమి కూడవద్దని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. సాయుధ బలగాలు, క్విక్ రెస్పాన్స్ టీమ్స్ నిరంతరం పహారా కాస్తున్నాయని, కౌంటింగ్ హాలులోకి కేవలం అభ్యర్థులు వారి ఎన్నికల ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లు, విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిని మాత్రమే అనుమతించాలని సిబ్బంది కి ఆదేశించారు. అందరూ తప్పనిసరిగా జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలను తూ.చా తప్పకుండా పాటించాలని,



అభ్యర్థులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసులకు సహకరించి కౌంటింగ్ ప్రక్రియను శాంతియుతంగా ముగిసేలా చూడాలన్నారు. ఆయన వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, బోధన్ ఏసిపి శ్రీనివాస్, ఎస్.హెచ్.ఓ.వెంకటనారాయణ, రూరల్ సిఐ విజయ్ బాబు, రుద్రూర్ సిఐ కృష్ణ, ఎస్సైలు మచ్చేందర్ రెడ్డి, వంశీ, మనోజ్, చంద్రమోహన్, సునీల్, భాస్కరాచారి, సాయన్న, రమ, ఎన్నికల పరిశీలకులు ఉన్నారు.

# అష్ట గ్రామాభివృద్ధి అంశాలపై గ్రామసభ

ముధోల్:13 ఫిబ్రవరి:విజన్ ఆంధ్ర : మండలంలోని అష్ట గ్రామాభివృద్ధిపై గురువారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఎన్నికైన అష్ట సర్పంచ్ రావుల లావణ్య-శ్రీనివాస్ అధ్యక్షతనలో గ్రామ సభను చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం ప్రజా సమస్యల పైన చర్చించారు. గ్రామంలోని ఆయా వార్డుల్లో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు మురుగు కాలువలు దోమల నివారణ చర్యలు చేపట్టాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త చర్యలు తీసుకునేల నిర్ణయించారు. గ్రామంలో అక్రమంగా నిర్మాణాలు అరికట్టడం, రోడ్ల డ్రైనేజీ పనులను చేపట్టేందుకు తీర్మానించారు. ముఖ్యంగా వేసవి కాలదృశ్య తాగునీటి పెద్దది లేకుండా లీకేజీలను అరికట్టాలని నిశ్చయించారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులకు తెలియజేశారు. రైతుల పంట పొలాల కు ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పంచాయతీ కార్తిక భారం తగ్గించేందుకు ఎల్ఈడి వీధిదీపాలను ఏర్పాటు చేసి, ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్లను ఎత్తులో బిగించేందుకు విద్యుత్ అధికారులతో చర్చిస్తామన్నారు. వివో, అంగన్వాడి భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని నిర్ణయించారు. గ్రామ అభివృద్ధికి ప్రజలు, అధికారులు సహకరించాలని సర్పంచ్ కోరారు.

# గడ్డపోతారం మున్సిపల్‌లో బీఆర్ఎస్ హవా

### శంభిపూర్ రాజు ఆధ్వర్యంలో గెలిచిన కౌన్సిలర్లతో సమావేశం

### - స్వతంత్ర అభ్యర్థి చేరికతో బలం 15కు పెరుగుదల

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): పఠాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని గడ్డపోతారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ ఆధిపత్యం మరింత బలపడింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు నివాసంలో గెలుపొందిన కౌన్సిలర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గడ్డపోతారం మున్సిపాలిటీలో మొత్తం 18 వార్డులు ఉండగా, అందులో 14 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. ఎన్నికల ఇంచార్జిగా వ్యవహరించిన ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు సమన్వయంతో పార్టీ శ్రేణులు సమగ్రంగా పనిచేయడంతో ఈ ఫలితాన్ని సాధించగలిగినట్లు నాయకులు తెలిపారు. ఇటీవల 18వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన పోతారం సతీష్ ముదిరాజ్ ఎమ్మెల్సీ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పుకొని అధికారికంగా చేరికయ్యారు. దీంతో గడ్డపోతారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్ల సంఖ్య 15కు చేరింది. మున్సిపల్



పాలనలో పార్టీ స్థిరత్వం మరింత బలపడినట్లు భావిస్తున్నారు. ఈ సందర్భంగా గెలిచిన కౌన్సిలర్లను అభినందించిన ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పారదర్శక పరిపాలన అందించాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి గడ్డపోతారాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని, పార్టీ క్రమశిక్షణను పాటిస్తూ సమష్టిగా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ కొలను బాలిరెడ్డి, మాజీ సర్పంచులు పులిగిల్ల ప్రకాష్ చారి, రవీందర్, సురేందర్ గౌడ్, నీరుడి శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు. సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# అన్నపూర్ణ దేవి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న బిజెపి నాయకులు

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్

### ఘనంగా హెచ్ఎంఎల్ కాలనీలో ఆధ్యాత్మిక వేడుకలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ హెచ్ఎంఎల్ కాలనీ పరిధిలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ సత్యనారాయణ స్వామి గుట్టపై అన్నపూర్ణ దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు, గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించగా, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా రావుల శేషగిరి మాట్లాడుతూ, ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధికి ఇలాంటి ధార్మిక



కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువలను పరిరక్షించడంలో దేవాలయాల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పనకు తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అన్నదానం నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

## మల్యాల మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ నిలిపివేత"

మల్యాల. ఫిబ్రవరి 13( విజన్ ఆంధ్ర ): మల్యాల మండల విద్యుత్ వినియోగదారులకు మరియు రైతులకు ముఖ్య గమనిక. మల్యాల మరియు తక్కలపల్లి 33/11 కేవీ సబ్-స్టేషన్ల పరిధిలో నెలవారీ నిర్వహణ మరియు అత్యవసర మరమ్మత్తు పనులు చేపడుతున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. విద్యుత్ సరఫరా మధ్యాహ్నం 02.30 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును, దీని వలన మల్యాల సబ్ స్టేషన్ పరిధిలో మల్యాల, ముత్యంపేట, రాజారాం, నూకపల్లి మల్యాల క్రాస్ రోడ్ గ్రామాలకు.తక్కలపల్లి సబ్స్టేషన్ పరిధిలో తక్కలపల్లి, మ్యాడం పల్లి మరియు మానాల గ్రామాల వినియోగదారులకు మరియు వ్యవసాయబావులకు విద్యుత్ అంతరాయం ఏర్పడును, కావున వినియోగదారులు మరియు రైతులు సహకరించగలరని అసిస్టెంట్ ఇంజనీర్ డి. దయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు

## స్టేషన్ ఘన్ పూర్ మునిసిపాలిటీపై కాంగ్రెస్ జెండా

### చైర్మన్ రేసులో తాటికొండ వినయ్

### వైస్ చైర్మన్ రేసులో గట్టు సంగీత, నీల రాజమ్మలు



స్టేషన్ ఘన్ పూర్, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మునిసిపాలిటీ పై కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. మొత్తం 18 వార్డుల్లో 13 వార్డులు కాంగ్రెస్ గెలుచుకోగా 5 వార్డులను బిఆర్ఎస్ గెలుచుకుంది. 1 వ వార్డు తాటికొండ మధు (బిఆర్ఎస్), 2 వ వార్డు గుర్రం హరినాథ్ (కాంగ్రెస్), 3 వ వార్డు. గుర్రం హైమా (కాంగ్రెస్), 4 వ వార్డు బూర్ల రాజేశ్వర్ (బిఆర్ఎస్), 5 వ వార్డు చల్ల రమ్య (బిఆర్ఎస్), 6వ వార్డు బలగాని అనిల్ గౌడ్ (బిఆర్ఎస్), 7 వ వార్డు అన్నెపు సుమలత (కాంగ్రెస్), 8 పొన్న రాజేష్ (బిఆర్ఎస్), 9వ వార్డు చౌదర్పల్లి సంపత్ రాజ్ (కాంగ్రెస్), 10 వ వార్డు తోకల అనూష (కాంగ్రెస్), 11వ వార్డు నీల రాజమ్మ (కాంగ్రెస్), 12 వ వార్డు గట్టు సంగీత (కాంగ్రెస్), 13వ వార్డు తాటికొండ వినయ్ కుమార్ (కాంగ్రెస్), 14వ వార్డు పెసరు కృష్ణవేణి (కాంగ్రెస్), 15వ వార్డు బొల్లు లక్ష్మి (కాంగ్రెస్), 16వ వార్డు అంగడి రజిత (కాంగ్రెస్), 17వ వార్డు పొన్నం స్వరూప (కాంగ్రెస్), 18 వ వార్డు పొన్న రవి (కాంగ్రెస్) గెలుచుకున్నారు.

మొత్తం 18 వార్డులకు 13 వార్డులు కాంగ్రెస్, 5 వార్డులు బిఆర్ఎస్ గెలుచుకున్నారు.

" చైర్మన్ తాటికొండ వినయ్ ?

బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 13 వార్డులను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. దీంతో ఎస్సీ రిజర్వుడ్ మున్సిపల్ చైర్మన్ పీఠం 13వ వార్డు నుంచి గెలుపొందిన తాటికొండ వినయ్ (సన్నీ)ని వరించనుంది. వైస్ చైర్మన్ పదవి కోసం 11వ వార్డు నుండి గెలుపొందిన నీల రాజమ్మ, 12వ వార్డు నుండి గెలుపొందిన గట్టు సంగీతలు పోటీ పడనున్నారు. అధిష్టానం ఎవరిని వైస్ చైర్మన్ గా ఎన్నుకున్నారు వేచి చూడాల్సింది.

## ఏడుపాయల జాతర పెండింగ్ పనులు పూర్తి చేయాలి

### భక్తులకు అసౌకర్యకం కలుగకుండా చర్యకు చేపట్టాలి

### ---జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, పాపన్నపేట, ఫిబ్రవరి 13, విజన్ ఆంధ్ర ప్రతినిధి జి, నర్సింలు, భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని, ఏడుపాయల జాతర పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం ఏడుపాయల జాతర ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భక్తులకు అసౌకర్య కలవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ట్రాఫిక్, త్రాగునీరు, పార్కింగ్ పార్కింగ్, సంస్కృతిక కార్యక్రమాలు, దర్శన ఏర్పాట్లు , ఇతర పెండింగ్లో ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సంవత్సరం జాతరకు దాదాపు పది లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి జాతరను ప్రశాంతంగా ముగించాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వీరేశం, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చెట్లు లేనిదే బతుకు లేదు-మానవ జాతికి మేతుకె లేదు

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చెట్లు లేనిదే బతుకు లేదు-మానవ జాతికి మేతుకె లేదు -పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలి -కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి



గంభీరావుపేట ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శుక్రవారం "తల్లి చెట్టు " పూజా కార్యక్రమాన్ని ఎకోక్లబ్, వృక్ష శాస్త్రం విభాగ అధ్యాపకులు సుచరణ్ ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్.వి. విజయలక్ష్మి గారి అధ్యక్షతన "తల్లిచెట్ట పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అందులో భాగంగా మన ప్రాంతంలోని పెద్ద వృక్షాలను సంరక్షించడం ద్వారా ఎన్నో జీవరాసులకు ఆవాసం గాను, మృత్తిక సంరక్షణలోనూ, సకాలంలో వర్షాలు పడుటలోను తల్లి చెట్టు ఎంతగానో సహాయపడతాయని తెలియజేశారు. తదనంతరం అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థుల చేత పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్.డాక్టర్. ఎం. ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ పి ఓ. పాక ధర్మపురి,టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. శ్రావణ్ కుమార్, స్కాలర్షిప్ కోఆర్డినేటర్. డాక్టర్. ఎన్ ఆదివిష్ణు, డాక్టర్. కె.వి. బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్,మహేష్ జగన్నాథం,భార్గవి, దీపిక,రమ్య రవీందర్,శంకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

## ప్రతిపక్షాలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారు

### ... ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్ పూర్, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): ప్రతిపక్షాలకు మున్సిపాలిటీ ప్రజలు ఓటుతో బుద్ది చెప్పారని ఇకనైనా విమర్శలు మానుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మొట్ట మొదటి మున్సిపల్ ఎన్నికలలో భారీ విజయాన్ని నమోదు చేసిన కాంగ్రెస్ పార్టీ సంబరాలు అంబరాన్ని అంటాయి. 18 స్థానాలకు 13 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి విజయదుందుంబి మోగించింది. దింతో ఘనపూర్ మున్సిపాలిటీ జై కాంగ్రెస్ నినాదాలతో మారుమోగింది. గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల సంబరాలతో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పండగ వాతావరణం నెలకొంది. విజయం సాధించిన కౌన్సిలర్లకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో 18 వార్డులకు 13 వార్డులలో విజయం సాధించి సంపూర్ణ మెజారిటీతో చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో 70 శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుందని, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో 72 శాతం స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుందని తెలిపారు. ఈ గెలుపుతో నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వెంట,



కడియం శ్రీహరి వెంటే ఉన్నారనే విషయం స్పష్టం అయిందని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా, వ్యక్తిగత ఆరోపణలు చేసినా మున్సిపాలిటీ ప్రజలు ఓటుతోనే తగిన బుద్ది చెప్పారని పేర్కొన్నారు. ఈ గెలుపు మా బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. ఇక నుండి ప్రతిపక్షాల ఆరోపణలు పట్టించుకోనని స్పష్టం చేశారు. నా ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లలా ముందుకు వెళ్లనున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. అందుకు నియోజకవర్గ ప్రజల భాగస్వామ్యం కావాలని కోరారు. అవినీతి, అక్రమాలు లేని పాలన అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ చేసింది కాంగ్రెస్ పార్టీ అని, మున్సిపాలిటీ అభివృద్ధికి 50 కోట్లు మంజూరు చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి మరో 50 కోట్ల నిధులు మంజూరు చేపించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. రానున్న రెండేళ్లలో 100 కోట్లతో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ రూపు రేఖలు మార్చేస్తానని స్పష్టం చేశారు. అలాగే ప్రతీ వార్డులో అభివృద్ధి పనులకు 2 కోట్ల రూపాయలు మంజూరు చేస్తానని తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం కృషి చేసిన నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 13 మంది కౌన్సిలర్లు రాంబాబు, జగదీష్ చంద్ర రెడ్డి, శిరీష్ రెడ్డి, శ్రీధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## మర్కుక్ లో హరే రామ హరే కృష్ణ నగర సంకీర్తన

మర్కుక్ ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో శుక్రవారం గ్రామస్థులు శ్రీ రంగనాయక స్వామి ఆలయం నుండి పురవీధుల గుండా హరే రామ హరే కృష్ణ నగర సంకీర్తన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మర్కుక్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు.

## బాన్సువాడ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం.

### 11 కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు...

11 కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు...
3 భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు విజయం సాధించారు.....
3 భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు......
1 ఎంఐఎం అభ్యర్థి ఒకరు విజయం సాధించారు.......
1 స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు......

బాన్సువాడ ఫిబ్రవరి 13 .విజన్ ఆంధ్ర). బాన్సువాడ మున్సిపాలిటీ జరిగిన ఎన్నికల్లో శుక్రవారం మున్సిపాలిటీ కాగ్రెస్ పార్టీ11 స్థానాల్లో విజయం సాధించి కైవసం చేసుకుంది.

బాన్సువాడ మున్సిపాలిటీ చైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. 19 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 11, బీఆర్ఎస్ 3, బీజేపీ 3, ఎంఐఎం 1, స్వతంత్ర 1 అభ్యర్థులు గెలుపొందారు. దీంతో కాసుల విజయ బాలరాజ్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టనున్నారు.

1వ వార్డు నాజ్రీన్ బేగం(బీ ఆర్ ఎస్)
2వ వార్డు జంగం రాజశేఖర్( కాంగ్రెస్)
3వ వార్డు ఫకీమ్ (కాంగ్రెస్)
4వ వార్డు రుక్మిణి ( కాంగ్రెస్)
5వ వార్డు కాసుల విజయ బాలరాజు ( కాంగ్రెస్)
6వ వార్డు అంజుం బేగం (బీఆర్ఎస్)
7వ వార్డు సామల మానస(బీజేపీ)
8వ వార్డు దొనకంటి శ్యామల( కాంగ్రెస్)
9వ వార్డు పాశం అమని(బీజేపీ)
10వ వార్డు ఎరుకల నగేష్ (కాంగ్రెస్)
11వ వార్డు గడుముల లింగం (కాంగ్రెస్)
12వ వార్డు అంజా గౌడ్ (స్వాతంత్ర)
13వ వార్డు ఖాలెక్ (కాంగ్రెస్)
14వ వార్డు నార్ల వసంత నందకిషోర్ ( కాంగ్రెస్)
15వ వార్డు వాంకార్ రమేష్ (కాంగ్రెస్)
16వ వార్డు గజ్జల మహేష్(బీజేపీ)
17వ వార్డు ఫర్హనాస్( ఎంఐఎం)
18వ వార్డు రేష్మ ఎజాజ్ (కాంగ్రెస్)
19వ వార్డు ఎండి మక్బుల్ (బీఆర్ఎస్ )

## భీమన్న జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దారి బాగు చేయించిన యువ సర్పంచ్....

బోథ్ మండలం లోని అందూర్ గ్రామ పంచాయతీ లో జరిగే ధన్నూర్ భీమన్న జాతర సందర్భంగా వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలన్న ఉద్దేశ్యం తో ధన్నూర్ సర్పంచ్ వెల్మ రోహిణి వినయ్ రెడ్డి లు అందూర్ సర్పంచ్ పృధ్వి తో మాట్లాడగ నేడు జేసీబీ సహాయం తో దారి బాగు చేయించడం జరిగింది. జాతరకు సంబంధించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూస్తామని అందూర్ యువ సర్పంచ్ పృధ్వి ధన్నూర్ సర్పంచ్ ఎల్మ రోహిణి వినయ్ రెడ్డి లు తెలిపారు.గతం లో అక్కడ ధన్నూర్ సర్పంచ్ ఎల్మ రోహిణి వినయ్ రెడ్డి లు కూడా నాలుగు లక్షల రూపాయలతో షెడ్డు నిర్మించారు. ఆ భీమన్న దేవుని ఆశీస్సులు బోథ్ మండల ప్రజలందరి పై ఉండాలని దేవుణ్ణి కోరుకున్నారు.



# గరిడేపల్లి పంచాయతీకి ఫ్రీజర్ విరాళం

## సామాజిక సేవా దృక్పథంతో ప్రధాని సైదులు ఫ్రీజర్ బహుకరణ

ఫిబ్రవరి 14 విజన్ ఆంధ్ర : గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రధాని కిష్టయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు గ్రామ పంచాయతీకి ఫ్రీజర్‌ను విరాళంగా అందజేశారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ సమక్షంలో దాతలు ప్రధాని నాగయ్య, రామ్మూర్తి, సైదులు (ఎస్టీడీ), మరియు వెంకటేశ్వర్లు ఈ ఫ్రీజర్‌ను విరాళంగా అందించారు

ఈ సందర్భంగా కాంగ్రెస్ త్రిపుర అంజన్ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఎవరైనా మరణించినప్పుడు పార్థివ దేహాలను భద్రపరచుకోవడానికి పడుతున్న ఇబ్బందులను గుర్తించి, కిష్టయ్య కుమారులు ముందుకు రావడం అభినందనీయమన్నారు.

పాల్గొన్న వారు:

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురీ అంజన్ రెడ్డి, ఉప సర్పంచ్ మాతంగి సంజీవ, గుంటూరు రాము, మేకపోతుల అఖిల్, పెండెం ముత్యాల గౌడ్, గట్టి గొప్పుల కృష్ణారెడ్డి, బండా సీతారాం రెడ్డి, గుండు సైదులు, పెండెం కాశయ్య, మేకపోతుల రామకృష్ణ, రాగిరెడ్డి చంద్రారెడ్డి, మేకపోతుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మరిపెడ మునిసిపల్ పీఠం కాంగ్రెస్ దే..

### - 9వార్డులు హస్తగతం..
### - 5 బీఆర్ఎస్, ఒకటి ఇండిపెండెంట్ అభ్యర్థి విజయం
### - క్యాంపునకు తరలిన అధికార కౌన్సిలర్లు

మహబూబాబాద్ (మరిపెడ): హోరా హోరి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పై చేయి సాధించింది. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పీఠంపై జెండా ఎగురవేసింది. 15 వార్డులకు 9వార్డులు కైవసం చేసుకుని విజయ ఢంకా మోగించింది. శుక్రవారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ 9, బీఆర్ఎస్ 5, ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి విజయం సాధించారు. కాగా అధికార పార్టీ అభ్యర్థులు క్యాంపునకు తరలివెళ్లారు. కాంగ్రెస్ విజయంతో మరిపెడ పట్టణంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వంపై నమ్మకం ఉంచి పట్టం కట్టిన డోర్నకల్, మరిపెడ పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

-గెలుపొందిన అభ్యర్థుల వివరాలు..

1వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఇస్లావత్ తిరుపతి 74 ఓట్ల మెజార్టితో గెలుపొందగా, 2వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ భద్రమ్మ శ్రీను 116 ఓట్లు మెజార్టీ, 3వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పానుగోత్ రాములు 20 ఓట్లు, 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మెరుగు రాము 58 ఓట్లతో, 5వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బోడ భాస్కర్ 48 ఓట్లు, 6వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కాలం సునిత రవీందర్‌రెడ్డి 151 ఓట్లు, 7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మండం కాంతమ్మ 117 ఓట్ల, 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి 6 ఓట్ల, 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గుగులోత్ నీల లచ్చిరాం 111 ఓట్ల, 10వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి బాదావత్ బేబీశ్రీ రవి 39 ఓట్లు, 11వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి లావుడియా సత్యవతి 176 ఓట్లు, 12వ వార్డు స్వతంత్ర అభ్యర్థి గంట్ల గౌతం రెడ్డి 252 ఓట్లు, 13వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి 68 ఓట్లు, 14వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జాటోత్ సురేష్ 151 ఓట్లు, 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి లూనావత్ రమేష్ 216 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

లిఇండిపెండెంట్ అభ్యర్థికి అత్యధిక మెజార్టీ..లి

పోటీ పోటీ ఎన్నికల్లో 12వ వార్డు తరఫున బరిలో నిలిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి ఏసీ గుర్తుతో గంట్ల గౌతమ్ రెడ్డి మరిపెడలోనే అత్యధికంగా 252ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

## జోర్దార్ గ కొనసాగిన గణపతి హోమం

### -శ్రీ వెంకటేశ్వర హైస్కూల్లో ఘనంగా సరస్వతి వార్షికోత్సవం

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్.సి) ఫిబ్రవరి 13:- నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ కేంద్రం లోని ప్రముఖ ప్రాఖ్యాతి గాంచిన శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపన వార్షికోత్సవ సందర్భంగా శుక్రవారం రోజు గణపతి విగ్రహ ప్రతిష్ట పన అనంతరం గణపతి హోమాన్ని శ్రీ శ్రీ గణేష్ జోషి విగ్రహాన్ని పున: ప్రతిష్ఠించి సరస్వతి దేవి పూజా కార్య క్రమాన్ని పాఠశాల విద్యార్థిని విద్యార్థుల తల్లిదం డ్రుల సమక్షంలో పూజా కార్యక్రమాలు తెలంగాణ నిర్వహించారు. పూజా కార్యక్రమంలో పాఠశాల వ్యవ స్థాపకులు సుబ్బారెడ్డి రామలక్ష్మి పాల్గొన్నారు. అనంత రం పాఠశాల విద్యార్థి విద్యార్థులతో పాటు తల్లిదండ్రు లకు అన్న ప్రసాదం అందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కే రామలక్ష్మి, వెంకటేశ్వర హై స్కూల్ హెడ్ మాస్టర్ కే సుబ్బారెడ్డి, మదర్ థెరిసా హైస్కూల్ హెడ్ మాస్టర్ నర్సింహారెడ్డి, ఆయా పాఠశాలల ఉపా ధ్యాయుని ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.



## మల్యాలలో కనులపండువగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం

మల్యాల. ఫిబ్రవరి 13( విజన్ ఆంధ్ర ): మల్యాల మండల కేంద్రంలోని శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా శుక్రవారం రోజున పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవాన్ని అర్చకులు కనులపండువగా నిర్వహించారు.

?ముందుగా శివపార్వతుల ఉత్సవ మూర్తులను స్థానిక మార్కండేయ ఆలయం నుండి మంగళ వాయిద్యాలు, భజన కీర్తనల నడుమ శోభాయమానంగా శివాలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు.

?ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై స్వామివార్లను వేంచేపు చేసి, పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య కళ్యాణ ఘట్టాన్ని శాస్త్రోక్తంగా పూర్తి చేశారు.

?ఈ కళ్యాణోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివార్లను దర్శించుకుని పునీతులయ్యారు. భక్తుల కోలాహలం, భజనల మధ్య మల్యాల పురవీధులన్నీ శివనామస్మరణతో మారుమోగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# అత్యధిక మెజార్టీతో గెలుపొందిన రెండో వార్డు కౌన్సిలర్ యారవ లక్ష్మీ శ్రీనివాస్

### ...294 మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి

### ......అత్యధిక మెజారిటీతో గెలిపించిన వార్డు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపిన యారవ లక్ష్మీ శ్రీనివాస్



నేరేడుచర్ల ఫిబ్రవరి 13 విజన్ ఆంధ్ర : రెండవ సాధారణ మున్సిపాలిటీ ఎలక్షన్ లో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో రెండో వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి యారవ లక్ష్మీ శ్రీనివాస్ బి ఆర్ ఎస్ అభ్యర్థిపై 294 అత్యధిక మెజారిటీతో గెలుపొందారు ఎలక్షన్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని ఎల్లప్పుడూ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటామని వార్డు ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలన్నీ సక్రమంగా అందిస్తామని వాటి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేరుస్తామని తెలియజేస్తూ గెలిపించిన వార్డు ప్రజలందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు

### నేరేడుచర్ల పుర పోరులో

# కాంగ్రెస్ పార్టీ ఘన విజయం

### ...15 వార్డులకు గాను 9 వార్డులు కాంగ్రెస్ పార్టీ 5 వార్డులు టిఆర్ఎస్ పార్టీ 1 వార్డు జనసేన పార్టీ కైవసం

నేరేడుచర్ల ఫిబ్రవరి 13 విజన్ ఆంధ్ర :నేరేడుచర్ల మున్సిపల్ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది నేరేడుచర్ల మొత్తం 15 వార్డులో గాను 9 వార్డులు కాంగ్రెస్ 5 వార్డులు టిఆర్ఎస్ పార్టీ 1వార్డు జనసేన పార్టీ గెలుచుకుంది 2,4,5,6,8,9,12,13,15 వార్డులు కాంగ్రెస్ గెలుపొందగా 1,3,7,10,11,14 వార్డులు బీఆర్ఎస్,జనసేన గెలుచుకున్నారు వారిలో కాంగ్రెస్ పార్టీలో గెలిచిన అభ్యర్థులు 2 యారవ లక్ష్మి 4 కొనతం మంజుల 5 నన్నె పంగ శీను 6 నూకల సందీప్ రెడ్డి 8 తాళ్ల లావణ్య 9 ఇంజమూరు శ్రీకాంత్ 12 షేక్ అబ్దుల్ కలీం13 బొలిశెట్టి లక్ష్మయ్య 15 కొనతం చిన్న వెంకటరెడ్డి టిఆర్ఎస్ పార్టీ లో గెలిచిన అభ్యర్థులు1 గుగులోతు రవినాయక్ 3 దొండపాటి అప్ప రెడ్డి 7 వాస జ్యోతి 10 ఇంజమూరి వెంకటమ్మ 11 మహమ్మద్ షహీనా 14 వార్డు జనసేన టిఆర్ఎస్ పార్టీ పొత్తులో గెలిచిన అభ్యర్థి ఆరూరి విజయలక్ష్మి నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ కైవేసం చేసుకుంది ఈనెల 16న నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు ఉన్నాయి

# జనగామ మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థి సజ్జ దుర్గాప్రసాద్ ఘన విజయం

### ఒకటో వార్డులో 250 ఓట్ల మెజారిటీతో విజయం

### -- పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు



జనగామ, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): జనగామ మున్సిపల్ ఎన్నికల్లో ఒకటో వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి సజ్జ దుర్గాప్రసాద్ ఘన విజయం సాధించారు. ఆయన తన సమీప ప్రత్యర్థిపై 250 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం విశేషంగా నిలిచింది. ఈ విజయంతో పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.

ఎన్నికల ప్రచార సమయంలో సజ్జ దుర్గాప్రసాద్ వార్డు అభివృద్ధిని ప్రధాన అజెండాగా ముందుకు తీసుకెళ్లారు. తాగునీరు, పార్కుల నిర్మాణం, రహదారుల మెరుగుదల, పారిశుధ్య సమస్యల పరిష్కారం వంటి అంశాలను ప్రజలకు హామీగా ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసిన అనంతరం ఫలితాలు వెలువడగా 250 ఓట్ల ఆధిక్యంతో ఆయన విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. గులాబీ జెండాలు ఎగురవేస్తూ విజయోత్సవాలు నిర్వహించారు.

విజయం అనంతరం సజ్జ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన ప్రతి ఓటరికి కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని, ప్రతి సమస్యకు సమయానికి స్పందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశలను నెరవేర్చడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ విజయంతో జనగామ మున్సిపాలిటీలో బి ఆర్ ఎస్ పార్టీ బలాన్ని మరోసారి చాటుకుందని పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు.

# ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందిపై దౌర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలు

### చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే తీవ్ర పరిణామాలు తప్పవు: డీజీపీ బి. శివధర్ రెడ్డి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర); రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వ అధికారులు, పోలీసు సిబ్బందిపై ఎలాంటి దౌర్జన్యాలు, అడ్డంకులు సృష్టించినా కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి స్పష్టం చేశారు.

ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్న సిబ్బందిని దుర్భాషలాడటం, బెదిరింపులకు పాల్పడటం, విధి నిర్వహణలో అడ్డంకులు కల్పించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన హెచ్చరించారు. ప్రజాప్రతినిధులైనా, అభ్యర్థులైనా, రాజకీయ పార్టీల కార్యకర్తలైనా చట్టానికి అతీతులు కారని, విధుల్లో ఉన్న అధికారులను అడ్డుకుంటే చట్టం తన పని తాను చేసుకుంటుందని తేల్చి చెప్పారు.

ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా, ఎంతటి ప్రభావశీలులైనా సరే ఎన్నికల సిబ్బందిపై చట్టవిరుద్ధంగా ప్రవర్తిస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని డీజీపీ పేర్కొన్నారు. ఇప్పటికే పోలీసులపై, ప్రభుత్వ ఉద్యోగులపై జరిగిన దాడులు, దౌర్జన్యాలపై నమోదైన కేసుల విచారణను వేగవంతం చేసి, తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీలు, పోలీసు కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.

ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులపై ఏవైనా అభ్యంతరాలు, ఫిర్యాదులు ఉంటే రాష్ట్ర ఎన్నికల సంఘానికి లేదా సంబంధిత పై అధికారులకు తెలియజేయాలని, కానీ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం సహించబోదని స్పష్టం చేశారు. వోట్ల లెక్కింపు సందర్భంగా రాజకీయ నాయకులు, పార్టీ శ్రేణులు ఎన్నికల సిబ్బందికి పూర్తి సహకారం అందిస్తూ నిబంధనల మేరకు వ్యవహరించాలని డీజీపీ బి. శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా పూర్తి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన సూచించారు.

## బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన అభ్యర్థులను సన్మానించిన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి,ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర) అయిజ: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున మెజార్టీతో గెలిచిన కౌన్సిలర్ అభ్యర్థులను ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ని,ఎమ్మెల్యే విజయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే గెలిచిన అభ్యర్థులను పూలదండ వేసి శాలువతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయం కేవలం రాళ్ల గోడలు కాదు,అది గ్రామ ఆత్మ


### ఆ ఆత్మకు మళ్లీ జీవం పోయాలంటే,ఆలయం పూర్తి కావాలి

### శివుడికి పట్టిన శని తొలగి, నడిగూడెం భక్తుల గుండెల్లో మళ్లీ భక్తి దీపం వెలగాలి

నడిగూడెం,ఫిబ్రవరి 13 ( విజన్ ఆంధ్ర ): భక్తులు తమ జీవితాల్లో శనిదోషంతొలగించుకోవాలని దేవాలయాలకు పరుగులు తీస్తారు. కానీ దేవుడికే శని పట్టిందంటే... ఆ బాధను ఎవరితో పంచుకోవాలి? ఎవరి వద్దకు వెళ్లాలి?

నడిగూడెం మండల కేంద్రంలో వెలసిన సారంగేశ్వర స్వామి ఆలయం గత రెండు దశాబ్దాలుగా పూజల వెలుగును కోల్పోయి నిశ్శబ్దంగా నిలిచి ఉంది. ఒకప్పుడు భక్తుల రద్దీతో కళకళలాడిన ఆగుడి, ఇప్పుడు మూగవేదనతో గోడలు చెప్తున్న కథలతో శిథిలావస్థలో మిగిలిపోయింది.

ఇరవై సంవత్సరాల క్రితం, నిధుల వేట పేరుతో కొందరు దుండగులు గర్భగుడిలో తవ్వకాలు జరిపి,శివుని విగ్రహాన్ని పెకిలించి ధ్వంసం చేసి, దోషం చేశారు.గర్భగుడి పక్కన పడేసిన శివలింగాన్ని చూసి గ్రామస్తుల హృదయాలు కలచివేసుకున్నాయి. దేవుడే నేలకూలిన దృశ్యం





వారికి మరువలేని ముద్రగా మిగిలిపోయింది.

ఆ తర్వాత భక్తులు ఆ శివలింగాన్ని భక్తిశ్రద్ధలతో తరలించి,మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి గుడి పక్కన ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. కానీ అది తాత్కాలిక ఓదార్పే గాని,శాశ్వత పరిష్కారం కాలేదు.

ఐదేళ్ల క్రితం గ్రామ ప్రజలు, అప్పటి ప్రజా ప్రతినిధులు కలసి గ్రామం వెలుపల నూతన శివాలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించారు. ఎండోవెంట్ శాఖ ద్వారా రూ.50 లక్షలు మంజూరు అయ్యాయి.కాంట్రాక్టర్ టెండర్ ప్రక్రియలో పనులు ప్రారంభించి,మూడు సంవత్సరాలు నత్త నడకన గోపురం,శిల్పి పనులు, గర్భగుడి,మండపం పూర్తయ్యేలా శ్రమించాడు. కానీ ఆశలతో ఎదురు చూసిన ఆ ఆలయం --- రెండు సంవత్సరాలుగా అర్ధాంతరంగా పనులన్నీ నిలిచిపోయాయి.

ఎండోమెంట్ శాఖ మంజూరు చేసిన రూ.50 లక్షలతో పనులు పూర్తయ్యాయని,బిల్లులు కూడా తీసుకున్నట్లు కాంట్రాక్టర్ వివరించినట్టు సమాచారం.మిగిలిన పనులకు నిధుల్లేవన్న కారణంతో నిర్మాణం ఆగిపోయింది.

దేవుడి ఆలయం అర్ధాంతరంగా ఉండిపోవడం గ్రామ ప్రజల మనస్సులను కలచివేస్తోంది.

గత రెండు సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధుల లేమి కూడా ఈ ఆలయానికి శనిలా మారిందని గ్రామస్తులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు.“శనినివదిలించుకోవడానికి శనేశ్వరుడి వద్దకు వెళ్లే మనం... శివుడికి పట్టిన ఈ శనిని ఎలా వదిలించాలి?” అని గ్రామ పెద్దలు ప్రశ్నిస్తున్నారు.

ప్రస్తుతం గ్రామ పంచాయతీ సర్పంచ్,పాలకసభ్యులు, ఎండోమెంట్ అధికారులు చొరవ తీసుకొని మిగిలిన పనులను పూర్తి చేసేందుకు కావలసిన నిధులను కోదాడ శాసనసభ్యులు పద్మావతి రెడ్డి సహాయ సహకారాలతో నిధులు మంజూరు అయ్యేవిధంగా కృషి చేసి,సారంగేశ్వరుడిని ప్రతిష్టించి,గ్రామ ప్రజలు తిరిగి పూజలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## ముల్కనూరు డైరీ ఫామ్ సందర్శించిన భానుపురి డైరీ డైరెక్టర్స్

చిలుకూరు ఫిబ్రవరి 13:( విజన్ ఆంధ్ర) : ముల్కనూరు మహిళా సహకార సంగం డైరీ ఫార్మ్ ను చిలుకూరు ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు వాడపల్లి రమేష్, సీఈఓ సంద్యాల అఖిల్ రెడ్డిల సమక్షంలో భానుపురి డైరీ రైతు ఉత్పత్తిదారుల సహాయ సహకారుల సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు హనుమకొండ జిల్లాలో భీమదేవరపల్లి మండలం, ముల్కనూర్ గ్రామంలో 25 వేల మంది సభ్యత్వం మరియు వాటాదారులతో నిర్వహిస్తున్న మహిళా సహకార సంఘం డైరీ ఫార్మ్ లో సందర్శించడం జరిగింది,డైరీ ఫామ్ లో రైతుల నుండి సేకరిస్తున్న పాల ద్వారా పాలు,పెరుగు, నెయ్యి, లస్సి, బాదంపాలు, మరియు స్వీట్స్ ఎలా తయారు చేస్తున్నారు వాటిని ఏ విధంగా మార్కెట్లో అమ్మకాలు జరుపుతున్నారు, వాటిని ఎలా తయారు చేస్తున్నారు అని తెలుసుకోవడం జరిగింది అలాగే మిషనరీల దగ్గరకు వెళ్లి తయారీ విధానాన్ని చూసి తెలుసుకోవడం జరిగిందని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో భానుపురి డైరీ రైతు ఉత్పత్తిదారుల సంస్థ డైరెక్టర్లు నెల్లూరి నాగేశ్వరావు, కొడారి రాము, కందుకూరి కృష్ణమూర్తి, పులగం ప్రభాకర్, ఉపేందర్, వెంకటరమణ, శిరీష, స్వాతి తదితరులు పాల్గొన్నారు..

## -- దేవుడి దగ్గర ముద్దసాని లక్ష్మారెడ్డి రాజకీయాలు తగవు

**-- దేవుడి దగ్గర ముద్దసాని లక్ష్మారెడ్డి రాజకీయాలు తగవు**

**-- మొగిలిపాక సర్పంచ్ జడిగే బుచ్చయ్య**

**-- సాంప్రదాయాలకు అనుగుణంగా గ్రామ ప్రజలు నడుచుకోవాలి**

యాదాద్రి ఫిబ్రవరి 13 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో శ్రీ భక్త ఆంజనేయస్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా గ్రామంలో ప్రజలందరూ పార్టీలకు అతీతంగా శివపార్వతుల కళ్యాణం జరుపుకోవడానికి శ్రీ భక్త ఆంజనేయస్వామి ఆలయ మాజీ చైర్మన్ ముద్దసాని లక్ష్మారెడ్డిని స్థానిక సర్పంచ్ జడిగే బుచ్చయ్య అడగగా మీరెవరు చేయడానికి మేమే చేస్తామని దురుసుగా ప్రవర్తించాడని దేవుడి దగ్గర రాజకీయాలు చేయడం తగదని విమర్శించారు శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో అందరూ కలిసి కట్టుగా ఓట్లేసి నన్ను సర్పంచిగా గెలిపించారని గ్రామంలో అందరం కలిసికట్టుగా శివపార్వతుల కళ్యాణం జరుపుకుందామని దేవాలయ మాజీ చైర్మన్ ముద్దసాని లక్ష్మారెడ్డిని అడగగా వారు దేవుని దగ్గర రాజకీయాలు చేయడం సరికాదని ఎద్దేవ చేశారు బీసీల ఎస్సీలు ఇప్పటివరకు ఎక్కడ ఉన్నారని మాజీ చైర్మన్ మాట్లాడడం ఏమిటని పట్టు వస్త్రాలు తలంబ్రాలు ఎవరైనా నా తర్వాతనే తేవాలని అనడం మంచిది కాదన్నారు ఇలాంటి దౌర్జన్యాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య ఉప సర్పంచ్ ఎస్.కె సైదులు మాజీ ఉప సర్పంచ్ విష్ణు చారి వార్డు మెంబర్లు మచ్చ సునీత స్వామి మచ్చ నవీన్ నాయకులు జక్క శ్రీనివాస్ రెడ్డి ముద్దసాని వెంకట్ రెడ్డి భీమనబోయిన బిక్షపతి ఎస్ కే అజ్జు స్వామి తదితరులు పాల్గొన్నారు



## ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

**--జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్, పాపన్నపేట, ఫిబ్రవరి 13, విజన్ ఆంధ్ర, ప్రతినిధి, జి నర్సింలు, మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ నర్సాపూర్ రామాయంపేట తూప్రాన్ మున్సిపాలిటీల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా జరిగాయన్నారు.మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్ నగేష్ , ఆర్డీవో రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి డీఎస్పీ ప్రసన్న కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

## ప్రజా దర్బార్‌లో సమస్యల పరిష్కారానికి హామీ

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌కు ప్రజల వినతుల వెల్లువ

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్.ఎల్.పి విప్ కె.పి. వివేకానంద్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే తన నివాసంలో నిత్యం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా గురువారం నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలతో సమావేశమై వారి సమస్యలు, వినతులను స్వీకరించారు. నీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, పింఛన్ల మంజూరు తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదులను శ్రద్ధగా విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా, నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు తమ కుటుంబ, సామాజిక, ధార్మిక కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను ఎమ్మెల్యేకు అందజేశారు. వాటిని సంతోషంగా



స్వీకరించిన ఆయన వీలైనంతవరకు ప్రతి కార్యక్రమానికి హాజరై ప్రజలతో మమేకమవుతానని చెప్పారు.

"ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రధాన ధ్యేయం. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాను" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పై అవగాహన ర్యాలీ



నడిగూడెం ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర):నడిగూడెం మండలం వల్లాపురం లో నడిగూడెం కు చెందిన కిసాన్ సేవా రత్న, ప్రకృతి వ్యవసాయ ప్రచారకర్త డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం-మనందరి బాధ్యత, నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం, జీవామృతం నేలకు అమృతం, ఆవు మూత్రం పేడతో తెగుళ్ల నివారణ, లాంటి నినాదాలతో గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ వినూత్నంగా ప్రచారం చేశారు. అనంతరం వచ్చే వానాకాలం నుండి ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ కేశగాని నరిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వనం సత్యనారాయణ, రైతులు బజ్జూరి వీరారెడ్డి, బజ్జూరి అచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీకరుణలత, మధుసూదన్ రెడ్డి, నాగరాజు, శ్రీలక్ష్మి, సుబ్బారావు, శంకర్, రాజశేఖర్, అంగన్వాడీ కార్యకర్తలు గోవిందమ్మ, మైభూబీ, ఆశ కార్యకర్తలు ప్రమీల, నసీమ, సుశీల, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెజారిటీ ఓటర్లు హస్తం వైపు...

కాంగ్రెస్ 17స్థానాలు..

ఎంఐఎం 12స్థానాలు..

బీఆర్ఎస్ 05స్థానాలు..

బీజేపీ 03స్థానాలు..

స్వతంత్ర 01స్థానం..

బోధన్,ఫిబ్రవరి13 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణ ఓటర్లు హస్తం వైపు మొగ్గు చూపారు. బోధన్ పట్టణ మున్సిపాలిటీలోని 38 మొత్తం వార్డ్ లకు బుధవారం ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని విజయమేరీ పాఠశాలలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేసి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. 1వార్డు వేములపల్లి లక్ష్మి (కాంగ్రెస్) 2.మీర్ గౌస్ (కాంగ్రెస్), 3.హర్షి అంజిమ్ (ఎంఐఎం), 4.సమీనా (కాంగ్రెస్), 5.షేక్ సమీర్ (ఎంఐఎం), 6. మొహమ్మద్ జహీర్ (కాంగ్రెస్), 7.ఇర్ఫానా పీర్జాస్ (ఎంఐఎం), 8.రజియా బేగం (ఎం ఐ ఎం), 9. దూలిపాల పౌల్ (కాంగ్రెస్), 10.ఎర్నాల పోషవ్వ (కాంగ్రెస్), 11.కొలిపాక రేణుక (బీజేపీ), 12.మొహమ్మద్ అలిమొద్దీన్ (ఎంఐఎం), 13.లంక రవి (కాంగ్రెస్), 14.బర్సు జ్యోతి (కాంగ్రెస్), 15.గుమ్మల అశోక్ రెడ్డి (బిఆర్ఎస్), 16.మిద్దెల దివ్య (ఇండిపెండెంట్), 17.ఎండీ హనీఫ్ (కాంగ్రెస్), 18.ఇలియాస్ అలీ (ఎంఐఎం), 19.ఆఫారిన్ బేగం (బిఆర్ఎస్), 20.ఆఫరిన్ (కాంగ్రెస్), 21.ముబీన్ అహ్మద్ (బి ఆర్ ఎస్), 22.మిద్దెల రామంరాజు (కాంగ్రెస్), 23.సహన సుల్తానా (కాంగ్రెస్), 24.లక్ష్మి (బిఆర్ఎస్), 25.తూము శరత్ రెడ్డి (కాంగ్రెస్), 26.అంకు దామోదర్ (కాంగ్రెస్), 27.మొహమ్మద్ అన్సర్ అహ్మద్ (ఎంఐఎం), 28.రసీమా బేగం ( ఎం ఐ ఎం), 29.రాజులదేవి పూజిత (బీజేపీ), 30.వాస్మీద్దీన్ (ఎంఐఎం), 31.ఉజ్మా బేగం (ఎంఐఎం), 32.వసీమ సుల్తానా (ఎంఐఎం), 33.గుంత అబ్బవ్వ (బీజేపీ), 34.ముషీర్ బాబా (బిఆర్ఎస్), 35.తూము పద్మ (కాంగ్రెస్), 36.సబా బేగం (కాంగ్రెస్), 37.ఆది నారాయణ ( కాంగ్రెస్), 38.ఖాజా కౌసర్ (ఎంఐఎం)లు గెలిపొందినట్లుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. మొత్తం 38వార్డులకు గాను కాంగ్రెస్ 17స్థానాలు, ఎంఐఎం 12 స్థానాలు, బీఆర్ఎస్ 5స్థానాలు, బీజేపీ 3స్థానాలు, స్వతంత్ర అభ్యర్థి 1స్థానం గెలుచుకున్నారు. ఏ పార్టీ కి స్పష్టమైన మెజారిటీ పట్టణ ప్రజలు అందించలేదు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠం కైవసం చేసుకోనుంది.

## మొక్కల పెంపకం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్



నడిగూడెం ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): నడిగూడెం మండల కేంద్రంలో మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నర్సరీలో మొక్కల పెంపకంకు సంబంధించిన పనులను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మొక్కలు పెంపకంలో జాగ్రత్తలు పాటించి, వేసవికాలం దృష్ట్యా నర్సరీలో నాటిన మొక్కలకు ఉదయం సాయంత్రం వాటర్ స్ప్రే చేసి, ప్రతి మొక్కను సంరక్షించాలని వన సేవకురాలు లక్ష్మికి సూచించారు.ప్రతి ఒక్కరు తమ ఇళ్లలో చెట్లను నాటి పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలని కోరారు.

## బీజేపీ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు...



బోధన్, ఫిబ్రవరి13 (విజన్ ఆంధ్ర) : బోధన్ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ అభ్యర్థులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం చేపట్టిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో 11 వార్డు నుండి కొలిపాక రేణుక బాలరాజు, 29 వార్డు రాజుదేవి లక్ష్మి పూజిత పవన్,33 వార్డు గుంత అబ్బవ్వ లు గెలుపొందారు. ఈ సందర్భంగా వారి వారి నివాసంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి లు వెళ్లి కలిసి పూల మాలలు వేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట సీనియర్ నాయకులు నర్సింహా రెడ్డి, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి కూరెళ్ల శ్రీధర్, ఎడపల్లి మండల బీజేపీ అధ్యక్షులు ఇంద్రకరణ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వల్లాపురం మాజీ ఎంపీటీసీ భిక్షమారెడ్డి మృతి

నడిగూడెం ,ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) మండలంలోని వల్లపురం మాజీ ఎంపీటీసీ రణబోతు భిక్షమారెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యాన్ని గురై మృతి చెందారు. ఆయన మృతి పట్ల మాజీ జెడ్పిటిసి సభ్యులు కిన్నెర నాగయ్య, కాంగ్రెస్ నాయకులు వల్లపు రెడ్డి సురేందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి,పల్లా యుగంధర్ రెడ్డి ,కళింగ రెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ తవణం వెంకటరెడ్డి, స్థానిక సర్పంచ్ కేశగాణి సరిత, సిరిపురం సర్పంచ్ వెంపటి రామారావు, దేవస్థానం చైర్మన్ తాళ్లూరు రమేష్, తదితరులు ఆయన మృతి పట్ల సంతాపం తెలిపి నివాళులర్పించారు.

### ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో విజయాన్ని అందించినందుకు

## కృతజ్ఞతలు: బలుస సతీష్



తెలకపల్లి, ఫిబ్రవరి 13( విజన్ ఆంధ్ర) ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి,నాయకత్వంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించిన ప్రజలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బలుస సతీష్ కృతజ్ఞతలు తెలిపారు శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు సతీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు అదేవిధంగా నాగర్ కర్నూల్ లో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలిచి మునిసిపల్ ఎన్నికల్లో భారీ విజయాన్ని అందించినట్లు ఆయన తెలిపారు.

# స్వయం ఉపాధితోనే సమాజ అభివృద్ధి సాధ్యం

### ఉద్యోగాల కోసం వేచిచూడకుండా వ్యాపార రంగంలోకి రావాలి -- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కె.పి. వివేకానంద సూచించారు. స్వయం ఉపాధి ద్వారా వ్యక్తిగత ఆర్థికాభివృద్ధితో పాటు సమాజం మొత్తం పురోగతి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం 125వ డివిజన్ గాజులారామారం పరిధిలోని దేవేందర్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన “తాజ్ బేకరీ” దుకాణాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, చిన్న స్థాయి వ్యాపారాలే స్థానిక ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది అవుతాయని తెలిపారు. యువతలో ఉన్న ప్రతిభను వ్యాపార రంగంలో వినియోగించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇలాంటి స్వయం ఉపాధి కార్యక్రమాలు ఉపాధి అవకాశాలను విస్తరించడమే కాకుండా, స్థానికులకు అవసరమైన సేవలను సమీపంలోనే అందుబాటులోకి తెస్తాయని ఆయన అన్నారు. నాణ్యమైన ఆహార పదార్థాలను సరసమైన ధరలకు అందిస్తూ వినియోగదారుల విశ్వాసాన్ని పొందాలని బేకరీ యాజమాన్యానికి సూచించారు.

అనంతరం బేకరీ యాజమాన్యానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కస్తూరి బాలరాజు, పాక్స్ చైర్మన్ పరుష శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ సాయి, మాక్సూద్ భాయ్, చెట్ల వెంకటేష్, నాగేష్, సుంకరి చందు, తారా సింగ్, దాసరం లక్ష్మణ్, రాజు, జునైద్, శివ నాయక్, నవీన్, చందు గౌడ్, ఉపేందర్ రెడ్డి, సుంకరి శివ, లక్ష్మి, సంపంగి నరసింహాతో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# ఇది ప్రజా విజయం- పొన్నం ప్రభాకర్

### ప్రజా ప్రభుత్వానికి ప్రజలిచ్చిన ఆశీర్వాదం

### అఖండ విజయాన్ని కట్టబెట్టిన ప్రజలకు కృతజ్ఞతలు

భీమదేవరపల్లి ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) : రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసుకోవడం పట్ల రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం కేవలం రాజకీయ పార్టీదే కాకుండా, ఇది ప్రజల విజయం, తెలంగాణ ప్రభుత్వ పథకాల విజయం అని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసం, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ--అభివృద్ధి కార్యక్రమాలపై ఉన్న నమ్మకానికి ఈ ఫలితాలు నిదర్శనమని తెలిపారు.

పట్టణ ప్రాంతాల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రజా పాలనకు అఖండ మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరించారని మంత్రి అన్నారు. ముఖ్యంగా పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారదర్శక పాలన, అవినీతి రహిత వ్యవస్థ, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన వంటి అంశాలు ఈ విజయానికి ప్రధాన కారణాలని వివరించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లు, కార్పొరేటర్లందరికీ మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పని చేయాలని, ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు పట్టం కట్టారని మంత్రి పేర్కొన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్గం సమిష్టి కృషి ఫలితమే ఈ ఘన విజయం సాధ్యమైందని అన్నారు.

పారదర్శక పాలన, వేగవంతమైన అభివృద్ధి, ప్రజలకు దగ్గరగా ఉన్న ప్రభుత్వం అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే ధోరణి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వల్లే పట్టణ ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని అన్నారు.

పురప్రజలు అందించిన ఆశీర్వాదాన్ని బాధ్యతగా స్వీకరిస్తూ, వచ్చే మూడు సంవత్సరాల్లో మరింత అభివృద్ధి, మరింత సంక్షేమం అందించే దిశగా కట్టుబడి పనిచేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమని, ప్రతి పట్టణం అభివృద్ధి దిశగా దూసుకెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు.

## మాతృభాషతోపాటు ఇతర భాషల్లో రాణించాలి

వేములవాడ ఆర్ సి ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) : శుక్రవారం రోజున ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ మరిగడ్డలో స్వాతంత్ర సమరయోధురాలు భారత కోకిల సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆంగ్ల భాషా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ భాష యొక్క గొప్పతనము ఆ బాషా ఏ విధంగా అభివృద్ధి చెందింది అనే విషయాలతో పాటు మనదేశంలో ఆంగ్లభాష ప్రవేశపెట్టడం వలన ప్రపంచ సాహిత్యం మనకు తెలియడమే కాకుండా మన యొక్క సంస్కృతి ఇక్కడ ఉన్న సాహిత్యం ఇతర దేశాలకు పరిచయం అయింది అనే విషయాలను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు...

బోధన్, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని శ్రీనివాస్ నగర్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పట్టణంలోని ఉద్మీర్ గల్లికి చెందిన ఉద్మీర్ సాయిలు పొలం పనులు ముగించుకుని తన మోటార్ సైకిల్ పై వస్తుండగా ఎదురుగా వచ్చిన మరో మోటార్ సైకిల్ ఢీ కొట్టింది. దీంతో సాయిలు కాలు కు తీవ్ర గాయమైంది. స్థానికులతో సమాచారం అందుకున్న 108సిబ్బంది లక్ష్మణ్, కేశవ్ కుమార్ లు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రి కి తరలించారు.





## మొబైల్ హెల్త్ క్యాంప్

వాజేడు,ఫిబ్రవరి13(విజన్ ఆంధ్ర): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరూరు పరిధిలో అయ్యవారిపేట గ్రామంలో శుక్రవారం మొబైల్ ఏఐ చెస్ట్, ఎక్సరే స్కానింగ్ మొబైల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డయాబెటిక్, హైపర్ టెన్షన్, జ్వరం, దగ్గు కలిగిన ప్రతి ఒక్కరికి చెస్ట్ ఎక్సరే, స్కానింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఈఓ వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ క్షయ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, సంతోష్, శారద, తిరుపతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## జహీరాబాద్‌లో హంగ్ -- ఉత్కంఠ రేపుతున్న మున్సిపల్ ఫలితాలు




జహీరాబాద్ ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఉత్కంఠ భరితంగా మారాయి. మొత్తం 37 వార్డులకు గాను ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో మున్సిపాలిటీలో 'హంగ్' పరిస్థితి ఏర్పడింది. వార్డు వారీగా ఫలితాలు పరిశీలిస్తే, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) 15 స్థానాలు సాధించి అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (కాంగ్రెస్) 14 వార్డుల్లో గెలుపొందింది. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) 3 స్థానాలు, ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఎంఐఎం) 2 స్థానాలు దక్కించుకోగా, స్వతంత్ర అభ్యర్థులు 3 చోట్ల విజయం సాధించారు. మొత్తం బలం 19 అవసరముండగా, ఏ పార్టీకి ఆ సంఖ్య దక్కలేదు. దీంతో ఛైర్మన్ పీఠం కోసం రాజకీయ సమీకరణాలు వేగంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్వతంత్రులు మరియు చిన్న పార్టీల మద్దతు ఎవరికి లభిస్తుందనే అంశంపై పట్టణ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. మున్సిపల్ పాలనపై ప్రభావం ఎలా ఉంటుందనే దానిపై ప్రజల్లో ఆసక్తి నెలకొంది. తదుపరి రోజుల్లో జరిగే చర్చలు, మద్దతు ప్రకటనలపై తుది ఫలితం ఆధారపడి ఉంటుంది.

# తలకు గాయంతో పాల వ్యాపారి మృతి

### అనుమానాస్పద పరిస్థితుల్లో ఘటన -- దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ పాల వ్యాపారి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

పోలీసుల వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా బేగంపేట్ ప్రాంతానికి చెందిన జి. రాజు యాదవ్ (35) రింగ్ రోడ్ సమీపంలో నివాసముంటూ పాల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. భార్య, ఇద్దరు చిన్నారులతో కలిసి నివసిస్తున్నాడు. పిల్లలు సమీపంలోని పాఠశాలలో చదువుకుంటున్నారు. ఈ నెల 13వ తేదీ ఉదయం సుమారు 9.30 గంటల సమయంలో రాజు యాదవ్ ఇంట్లో అన్నం తింటుండగా అకస్మాత్తుగా కిందపడిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే 108 అంబులెన్స్ ద్వారా సమీప ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అయితే మృతుడి తలపై గాయం ఉన్నట్లు వైద్యులు గుర్తించినట్లు సమాచారం. గతంలో మద్యం సేవించి కిందపడటంతో గాయం అయిందని మృతుడి భార్య పేర్కొన్నట్లు తెలిసింది. అయితే ఆ గాయంతోనే మృతి జరిగిందా? లేక



ఇతర కారణాలేవైనా ఉన్నాయా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుడి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేస్తూ, తన కుమారుడి మరణంపై అనుమానం వ్యక్తం చేసింది. ఈ మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా అసలు కారణాలు వెలుగులోకి రానున్నాయి. ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# మర్పల్లి రైల్వే గేటు రెండు రోజులపాటు మూసివేత

### ట్రాక్ మరమ్మత్తుల నేపథ్యంలో రైల్వే అధికారుల ప్రకటన

మర్పల్లి, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో ట్రాక్ మరమ్మత్తు పనులు చేపట్టనున్న నేపథ్యంలో మర్పల్లి రైల్వే గేటును తాత్కాలికంగా మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. శనివారం 14-02-2026 ఉదయం 6 గంటల నుండి మర్పల్లి రైల్వే గేటు పూర్తిగా మూసివేయబడుతుంది. ట్రాక్ మరమ్మత్తు పనులు కొనసాగనున్న కారణంగా 16-02-2026 సోమవారం సాయంత్రం 6 గంటల వరకు గేటు మూసివేయబడుతుందని అధికారులు స్పష్టం చేశారు.

ఈ నేపథ్యంలో మర్పల్లి మరియు పరిసర ప్రాంతాల ప్రజలు, వాహనదారులు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకుని ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించుకోవాలని రైల్వే సిబ్బంది విజ్ఞప్తి చేశారు.



గేటు మూసివేత కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రజలు సహకరించాలని కోరారు. ట్రాక్ మరమ్మత్తుల అనంతరం 16-02-2026 సోమవారం సాయంత్రం 6 గంటలకు రైల్వే గేటును తిరిగి ప్రారంభిస్తామని అధికారులు ప్రకటనలో తెలిపారు.

# వడ్డేపల్లి మున్సిపాలిటీ లో గాడ్రించిన సింహం

అలంపూర్ ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గంలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో అల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ నుండి వడ్డేపల్లి శ్రీనివాసులు వర్గం 8 సీట్లు కైవసం చేసుకొని ముందుంది. ఎవ్వరూ ఊహించని విధంగా కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలకు దిమ్మదిరిగే షాక్ ఇచ్చారు. మండలంలో వడ్డేపల్లి శ్రీనివాసులు పట్టును నిలుపుకొని 8 సీట్లు గెలుచుకోవడం విశేషం. ప్రజలకు గత 40 సంవత్సరాల నుండి సేవ చేస్తున్నందున ప్రజలు గుర్తించి మమ్ములను గెలిపించారని తెలిపారు. భవిష్యత్తులో ప్రజలకు సేవ చేసి వడ్డేపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కి కృషి చేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉండి మౌలిక వసతులు, డ్రైనేజి, సి సి



రోడ్లు, మున్సిపాలిటీని అన్నివిధాలా అభివృద్ధిచేసి జిల్లా లో మొదటి స్థానంలో నిలిపే ప్రయత్నం చేస్తామని తెలిపారు.

# అంగరంగ వైభవంగా కనకదుర్గమ్మ జాతర...

చిలుకూరు ఫిబ్రవరి 13:( విజన్ ఆంధ్ర) : చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో శుక్రవారం కనకదుర్గమ్మ జాతరను కనుల పండుగగా జరుపుకున్నారు. మూడు రోజులు పాటు సాగే ఈ పండుగ లో శుక్రవారం రోజు ప్రభలు కట్టి ఊరేగింపు నిర్వహించి బయలుదేరి అమ్మవారి గుడి దగ్గరకు వచ్చి మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు, అనంతరం గ్రామంలో వివిధ పార్టీల ఆధ్వర్యంలో కోలాట ప్రదర్శనలు సంస్కృతిక కార్యక్రమాలు ఎడ్ల పందాలు నిర్వహించారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొని మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో జాతరను జరుపుకుంటున్న బేతవోలు గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ గ్రామానికి ఒక ప్రత్యేకత ఉందంటూ తరతరాల నుంచి ఆనవాయితీగా వస్తున్న కనకదుర్గమ్మ జాతర శివరాత్రికి ముందు జరుపుకుంటారని ఈ గ్రామ ప్రజలకు కనకదుర్గమ్మ వారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని పాడి



పంటల్లోనూ గ్రామం సుభిక్షంగా ఉండేలా అమ్మవారు అనుగ్రహం ఉండాలని, బేతవోలు అంటే కమ్యూనిస్టు పార్టీకి కంచు కోటని అన్నారు, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాళ్లూరి భద్రయ్య చేసిన సేవలు మర్చిపోలేనివి అని బేతవోలు దొరల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడినది కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాట ప్రదర్శనలు డీజే ల పాటలు, డబ్బు చప్పుళ్ళు, వివిధ రకాల వేషాధారణలు వీక్షకులను ఆకట్టుకున్నాయి,

**అమ్మవారి దీవెనలతో సుఖ సంతోషాలతో జీవించాలి...**

**నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీ...**

ఈ జాతరలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చిలుకూరు ఎస్సై హనుమా నాయక్ ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రేమిడాల రాజు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పిల్లుట్ల కనకయ్య, సంధ్యాల రామ్ రెడ్డి, ఎస్కే సాయి బల్లి, కాంపాటి వెంకటయ్య, చిలువేరు ఆంజనేయులు, గ్రామ శాఖ కార్యదర్శి తాళ్లూరి వెంకటయ్య, బెజవాడ వినోద్, కమిటీ నిర్వాహకులు రామారావు, పెద్ద మల్లయ్య, రాజేష్, మహమ్మద్, నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# బోర్లంలో చెట్లకు వాటరింగ్ డే చేస్తున్న ఎంపీడీవో ఆనంద్



బాన్సువాడ ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర). బాన్సువాడ మండల పరిధిలోని బోర్లం గ్రామంలో శుక్రవారం చెట్లకు వాటర్ డే చేస్తున్న బాన్సువాడ ఎంపీడీవో ఆనంద్. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ. చెట్లు ప్రగతికి మెట్లు అనే విధంగా గ్రామాల్లో చెట్లు పెంచడం చేయాలని గ్రామస్తులకు సూచించారు. చెట్లు మనుషులకు ఆక్సిజన్ ఇవ్వడంతో పాటు వాతావరణంలో మార్పులను కలిగించి అల్లాదకరమైన వాతావరణం ఏర్పడే విధంగా కృషి చేయాలని, సమాజం లో చెట్లు

## చెట్ల పెంపకం ప్రతి పౌరుడి బాధ్యత......

పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యతగా స్వీకరించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వము అనేకసార్లు చెట్లు పెంచాలని సూచించి నప్పటికీ గ్రామాల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లను నాటడం చేస్తేనే ప్రభుత్వ ఆశయం సంకల్పం నెరవేరుతుందని ఎంపీడీవో తెలిపారు. చెట్లు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యత కూడా గ్రామ పౌరులు పరిపాలన బాధ్యులు స్వీకరించినప్పుడే చెట్లు ఎండిపోకుండా బాధ్యతగా వ్యవహరించినప్పుడే నాటిన మొక్కలు జీవించగలరని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపడుతున్న నీడలేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో మంజూరు చేసిన ఇండ్లకు ఎంపీడీవో మార్కోట్ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రమేష్, గ్రామ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు తదితరు పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్ చైర్మన్ రేసులో పుల్కం రాజు

## సామాజిక సమీకరణాలతో మారిన రాజకీయ చిత్రం

వేములవాడ టౌన్ ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) : వేములవాడ మున్సిపల్ పీఠంపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడనుంది. మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కించుకోవడానికి కావాల్సిన మేజిక్ ఫిగర్‌ను కాంగ్రెస్ పార్టీ దాదాపు సొంతం చేసుకున్న నేపథ్యంలో, చైర్మన్ అభ్యర్థిగా సీనియర్ నాయకులు పుల్కం రాజు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నమ్మకస్తుడిగా పేరున్న పుల్కం రాజుకే పట్టం కట్టేందుకు అధిష్టానం మొగ్గు చూపుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ 13, బిజెపి 8, బిఆర్ఎస్ 5 స్థానాలను సాధించగా.. ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. అయితే, మేజిక్ ఫిగర్ కోసం ఇద్దరు స్వతంత్రులతో పాటు మరో పార్టీకి చెందిన కౌన్సిలర్ కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నట్లు తెలుస్తోంది. సదరు సభ్యులకు వైస్ చైర్మన్ పదవి ఆఫర్ చేసి, చైర్మన్ స్థానాన్ని పుల్కం రాజుకు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. ?ఈ ఎన్నికల్లో సామాజిక సమీకరణాలు కూడా పుల్కం రాజుకు అనుకూలంగా మారుతున్నాయి. గతంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్లుగా పనిచేసిన వారు కూడా మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వారే కావడం ఇక్కడ విశేషం. ఇప్పుడు పుల్కం రాజు కూడా అదే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఆయన అభ్యర్థిత్వం దాదాపు ఖాయమైనట్లు తెలుస్తోంది. ఒకవేళ పుల్కం రాజు చైర్మన్ బాధ్యతలు చేపడితే, వేములవాడ మున్సిపల్ పీఠాన్ని మున్నూరు కాపు కులస్తులు కైవసం చేసుకోవడం ఇది మూడోసారి అవుతుందంటూ పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

?పుల్కం రాజు గతంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు సేవలందించారు. ఆయన సతీమణి కౌన్సిలర్‌గా, ఆయన కోఆప్షన్ సభ్యుడిగా పని చేసిన అనుభవం ఉంది. అసెంబ్లీ ఎన్నికల ముందే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ఆయన, పార్టీ విజయం కోసం అహర్నిశలు శ్రమించారు. మున్నూరు కాపు సామాజిక వర్గంలో మంచి పట్టుండటం, విద్యావంతుడు కావడం, అందరితో కలివిడిగా ఉండే వ్యక్తిత్వం ఆయనకు పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కుటుంబ సభ్యుడిలా మెలిగే పుల్కం రాజుకు బాధ్యతలు అప్పగిస్తే మున్సిపాలిటీలో పాలన సులభం అవుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. పార్టీ కేడర్ మద్దతు కూడా ఆయనకే ఎక్కువగా ఉండటంతో, త్వరలోనే పుల్కం రాజు పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ పరిణామంతో వేములవాడ కాంగ్రెస్ శ్రేణుల్లో ముందే పండుగ వాతావరణం నెలకొంది.

# నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఎన్నికలలోకాంగ్రెస్ పార్టీ

## అభ్యర్థుల విజయం కౌన్సిల్లర్లను సన్మానించిన ఎమ్మెల్యే పి. సంజీవ రెడ్డి

నారాయణఖేడ్,ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) : మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన అభ్యర్థులను నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శుక్రవారం తన స్వగృహం వద్ద పూలమాలలు,శాలువాలతో సన్మానించారు. 2వ వార్డు సురేఖ,4వ వార్డు దారం శంకర్,5వ వార్డు మహేష్ చౌహన్,6వ వార్డు భగవాన్ లక్ష్మణ్,8వ వార్డు నగేష్ కుమార్ శేట్కర్,9వ వార్డు బాణాపురం రాజు, 10వ వార్డు ఫర్హానబేగం,11వ వార్డులో రుక్మిణి గోపాల్ రెడ్డి,12వ వార్డు షారుఖాన్,13వ వార్డు మహేందర్కార్ వివేకానంద,14 వ వార్డు అజియా తరుణ్ణంలను ఆయన సన్మానించారు. 15 స్థానాలకు గాను 11 స్థానాలను గెలిచి మరొకసారి నారాయణఖేడ్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డ అని నిరూపించినందుకు పట్టణ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పై నమ్మకం ఉంచి భారీ విజయాన్ని అందించిన మున్సిపల్ ప్రజలకు ఋణపడి ఉంటానని,ఖేడ్ పట్టణాన్ని ఎంపి సురేష్ కుమార్ శెట్కార్ తో కలిసి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాము అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్,తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కార్పొరేషన్‌లో కాంగ్రెస్ ఘన విజయం

## - 38 డివిజన్లలో జెండా

గోదావరిఖని ఫిబ్రవరి-13(విజన్ ఆంధ్ర) : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యంతో విజయం సాధించింది. మొత్తం 60 డివిజన్లకు గాను 37 డివిజన్లలో ప్రత్యక్ష పోటీలో గెలుపొందగా, మరో ఒక డివిజన్‌లో ఏకగ్రీవంగా విజయం సాధించి మొత్తం 38 డివిజన్లను కైవసం చేసుకుంది. ఇక మిగతా స్థానాల్లో బిఆర్ఎస్ 13 డివిజన్లు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 6 డివిజన్లు, బిజెపి 1 డివిజన్, సిపిఐ 1 డివిజన్, ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి 1 డివిజన్‌లో విజయం సాధించారు. ఈ ఫలితాలతో కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లభించింది. స్థానిక సమస్యల పరిష్కారం, అభివృద్ధి హామీలు, ప్రజల మద్దతు కాంగ్రెస్ విజయానికి కారణమని పార్టీ నేతలు పేర్కొన్నారు. ఇక ప్రతిపక్ష పార్టీలు తమ పనితీరును సమీక్షించుకుని భవిష్యత్‌లో మరింత బలోపేతంగా ముందుకు సాగుతామని తెలిపారు. రామగుండం నగర రాజకీయాల్లో ఈ ఫలితాలు కీలక మలుపు తిప్పినట్టుగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# ఏడుపాయల జాతర పెండింగ్ పనులు పూర్తి చేయాలి

## భక్తులకు అసౌకర్యకం కలుగకుండా చర్యకు చేపట్టాలి

## ---జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్, పాపన్నపేట, ఫిబ్రవరి 13, విజన్ ఆంధ్ర,ప్రతినిధి, జి నర్సింలు భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని, ఏడుపాయల జాతర పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏడుపాయల జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భక్తులకు అసౌకర్య కలవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్, త్రాగునీరు, పార్కింగ్ పార్కింగ్, సంస్కృతిక కార్యక్రమాలు, దర్శన ఏర్పాట్లు , ఇతర పెండింగ్లో ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సంవత్సరం జాతరకు దాదాపు పది లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి జాతరను ప్రశాంతంగా ముగించాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వీరేశం, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఉత్కంఠ రేపుతున్న ఛైర్మెన్ పదవులు

**-ఆసిఫాబాద్ జిల్లా లో కీలకం కానున్న స్వతంత్రులు**

**-కాగజ్ నగర్ లో మున్సిపాలిటీలో కాంగ్రెస్,బీజేపీ కలుస్తాయా**

**-ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో లో కీలకం కానున్న స్వతంత్ర లు**

కాగజ్ నగర్ ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర) కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా లో మున్సిపాల్ ఎన్నికల కౌంటింగ్ పూర్తయింది. నెల రోజుల ఉత్కంఠ కు ఈ రోజు తెర పడింది. ఈ రోజుల వెలువడిన ఫలితాలలో ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 20 వార్డ్ లకు గాను బి ఆర్ ఎస్-9, కాంగ్రెస్-7, స్వతంత్రులు-4 అభ్యర్థులు గెలుపొందారు. కాగజ్ నగర్ లో మున్సిపాలిటీలో 30 వార్డ్ లకు గాను బి ఆర్ ఎస్-11, కాంగ్రెస్-09, బీజేపీ-05, స్వతంత్ర-4 ఎం ఐ ఎం-1 గెలుపొందారు. జిల్లాలో చైర్మన్ పదవులు కీలకం కానున్నాయి. ఎ పార్టీ చైర్మన్ పదవి కి అయినా స్వతంత్రల పైనా ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది. ఏది ఏమైనా జిల్లా రాజకీయ వేడి ఇంకా తగ్గలేదు. జిల్లా కీలకం కానున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ ల ఓట్లు వీరు వీరు, స్వతంత్ర లు ఎటువైపు మొగ్గు చూపిస్తే వారి పార్టీ కె ఛైర్మెన్ పదవి దక్కే అవకాశలు ఉన్నాయి. కాగజ్ నగర్ లో వెలువడిన ఫలితాలలో కాంగ్రెస్ 9,బీజేపీ కి 5 స్థానాలు రాగ రెండు పార్టీ లు కలిసి కాగజ్ నగర్ లో చైర్మన్, వైస్ చైర్మన్‌ను ఎన్నుకునే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఇదే జరుగుతే ఇది కాంగ్రెస్ పార్టీ కి కలిసి వచ్చే అంశంగా కాగజ్ నగర్ చర్చించుకుంటున్నారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో స్వతంత్ర లు ఎటు వైపు మొగ్గు చూపిస్తే వారికే ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్ పదవులు వచ్చే అవకాశం ఉంది.

# మున్సిపల్ ఫలితాల్లో కాంగ్రెస్ హవ

## -9 కాంగ్రెస్,2 బి ఆర్ ఎస్,1 ఇండిపెండెంట్

చిట్యాల ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర); చిట్యాల మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికలలో భాగంగా శుక్రవారం నాడు ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. మున్సిపాలిటీలో మొత్తం 12 వార్డులు ఉండగా 9 కాంగ్రెస్,2 బిఆర్ఎస్,01 ఇండిపెండెంట్‌లు విజయం సాధించారు. విజయం సాధించిన వారు పార్టీల వారీగా 3వ వార్డ్ గాలి యాదమ్మా లింగయ్య,4వ వార్డ్ కోనేటి ఎల్లయ్య,5వ వార్డ్ గుండెబోయిన శ్రీ లక్ష్మి సైదులు,6వ వార్డ్ జెరిపోతుల సత్యనారాయణ,7వ వార్డ్ దేశపాక లత,8వ వార్డ్ కుక్కల మోహన్,09వ వార్డ్ ఏర్పుల పరమేష్,11వ వార్డ్ మునగాల సందీపా,12వ వార్డ్ పందిరి గీత రమేష్,బిఆర్ఎస్ 2వ వార్డ్ షబానా,10వా వార్డ్ నిమ్మనగోటి శ్రీను,1వ వార్డ్ నాగిళ్ళ సుధాకర్ (ట్రాన్స్ జెండర్)ఇండిపెండెంట్ గెలుపొందారు. అధికార పార్టీకి 9 కాన్సిలర్ రావడంతో చైర్మన్ పీఠం కాంగ్రెస్కు దక్కడం జరిగింది.

## గద్వాల మున్సిపాలిటీలో బిజేపి కౌన్సిలర్లుగా భార్యాభర్తలు అరుదైన విజయం




గద్వాల ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఒక ఆసక్తికరమైన ఘట్టం చోటుచేసుకుంది. బీజేపీ పార్టీ తరపున పోటీ చేసిన భార్యా భర్తలు ఇద్దరూ ఘన విజయం సాధించి తమ సత్తాను చాటుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా బీజేపీ అధ్యక్షులు,ఈయన 19వ వార్డు నుంచి రామాంజనేయులు పోటీ చేసి విజయఢంకా మ్రోగించారు. గద్వాల మున్సిపల్ మాజీ చైర్మన్ కృష్ణవేణి 26వ వార్డు నుంచి పోటీ చేసి విజయఢంకా మ్రోగించారు.ఒకే ఇంట్లో ఇద్దరు ప్రజాప్రతినిధులుగా ఎన్నికవ్వడం, అది కూడా వేర్వేరు వార్డుల నుంచి విజయం సాధించడం గద్వాల రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. బీజేపీ శ్రేణులు ఈ దంపతుల విజయాన్ని ఘనంగా వేడుక చేసుకుంటున్నారు.

## కరీంనగర్ కార్పొరేషన్ 8వ డివిజన్ కార్పొరేటర్ గా కాల్వ మల్లేశం...

### 10 95 మెజార్టీతో గెలుపొందిన మల్లేశం..



విజన్ ఆంధ్ర: శంకరపట్నం: కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదవ డిజన్ అల్లునూర్ కార్పొరేటర్ గా కాల్వ మల్లేశం అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. ఈ నెల 11న జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా కాల్వ మల్లేశం పోటీ చేయవా అలుగునూరు ఓటర్లు, ప్రజానీకం, నేడు ప్రకటించిన ఫలితాల్లో కరీంనగర్ కార్పొరేషన్ 8వ డివిజన్ అలుగునూర్ కార్పొరేటర్ గా కాల్వ మల్లేశం 1 వెయ్యి 95 ఓట్ల అధిక మెజార్టీతో గెలిపించారు. కరీంనగర్ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ కాలేజీలో నిర్వహించిన ఎన్నికల ఫలితాల్లో కార్పొరేట్ గా గెల్పొందిన కాల్వ మల్లేశంకు ఎన్నికల అధికారులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అల్లునూరు ప్రజానీకానికి ఓటర్లకు, అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు అలుగునూర్ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగి పనులు చేస్తానని, కాల్వ మల్లేశం శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులు అయినా వేళ

నారాయణఖేడ్,ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) : ఖేడ్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉన్నతస్థాయి అధికారులు,ఉపాధ్యాయులుగా వ్యవహారించారు. చీఫ్ సెక్రటరీగా వి.కీర్తన,విద్యాశాఖ మంత్రిగా మేవీన్,కలెక్టర్ గా మునజ్జ,ఆర్జేడిగా సోబియా,సబ్ కలెక్టర్ గా చందన,డిఈఓ గా జ్ఞానవర్షిత,ప్రధానోపాధ్యాయులుగా స్వాతి,ఆయా సబ్జెక్ట్ ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహారించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఖేడ్ ఎస్సై శ్రీశైలం హాజయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..త్వరలో జరుగనున్న 10వ తరగతి పరీక్షలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని,నిరంతర కఠోర శ్రమ ఉన్నత శిఖరాలకు చేర్చుతుంది అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అనుబూతులు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న నైన గుళ్లు

### శ్రీ మహా రామలింగేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా జరగనున్న శివ పార్వతుల కళ్యాణం

### భక్తజనం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మాజీ జెడ్పిటిసి ఐత కోమల రాజిరెడ్డి

### కొయ్యురు సర్పంచ్ కొండ రాజమ్మ, ఆలయ కమిటీ సభ్యులు



మల్హర్, ఫిబ్రవరి 13 విజన్ ఆంధ్ర : మండలంలోని కొయ్యుర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పివి నగర్ గ్రామ అటవీ ప్రాంతంలో మానేరు పరివాహక ప్రాంతంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ మహ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఈ ఆదివారం మహ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ వేడుకలు కన్నుల పండుగగా వైభవంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి ఐత రాజిరెడ్డి కోమల, కొయ్యురు సర్పంచ్ కొండ రాజమ్మ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ఐత కోమల రాజిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ప్రతి ఏటా మహ శివరాత్రి సందర్భంగా అంగరంగ వైభవంగా శివ పార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఐతే ఈ ఆలయం జైనుల కాలంలో గుట్టనే గుహలుగా తొలొచి అద్భుత శిలా కల్పాలను చెక్కి పరమేశ్వరున్ని ప్రతిష్టించారు. ఆలయం ముందు భాగంలో నాటి చిత్రకారులు చెక్కిన శిల్పకళ నైపుణ్య సంపద ఈ ఆలయాన్ని నిశితంగా పరిశీలిస్తే మనకు అవగతం అవుతుంది. జైనుల కాలంలో ప్రసిద్ధి చెందిన గుడులే నేడు కాలక్రమేనా నైన గుళ్ళుగా పిలువబడుతున్నాయని తెలుస్తుంది. ఆలయం ముందు భాగంలో నాటి జైనుల కాలంలో చెక్కిన శాసన లిపి ఇప్పుటికి చెక్కుచెదరకుండా ఉంది. పచ్చని అడవి ప్రాంతంలో ప్రకృతి అందాల సోయగంలో అలలారే మహరామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి ఏటా జరిగే మహ శివరాత్రి ఉత్సవాలకు పెద్దపల్లి – భూపాలపల్లి జిల్లా లోని మంథని మహదేవపూర్ భూపాలపల్లి, గోదావరిఖని, పెద్దపల్లి బేగంపేట పర్కాల కాటారం తదతర మల్హర్ తదితర గ్రామాల్లోని భక్తజనం తండోపతండాలుగా వస్తుంటారు. ఈ ఏడాది కూడా ఆలయ కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. మహ శివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పార్వతి పరమేశ్వరున్ని కృపా కటాక్షానికి పాత్రలు కావాలని శుక్రవారం ఐత రాజిరెడ్డి కోమల దంపతులు, కొయ్యురు సర్పంచ్ కొండ రాజమ్మ, ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ మునిసిపాలిటీలో కాంగ్రెస్ సునామీ

### -అనన్య విజయం తో ప్రత్యర్థుల గుండెల్లో గుబులు

### - ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా కొత్త చైర్మన్ అనన్య కృషి చేస్తారు



మర్పల్లి పిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర):వికారాబాద్ మునిసిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయంతో జెండా రెపరెపలాడింద నీ చైర్మన్ పదవిని కాంగ్రెస్ అభ్యర్థి అనన్య కైవసం చేసుకోవడంతో ప్రత్యర్థి పార్టీల్లో తీవ్ర నిరాశ నెలకొందనీ పట్టణ రాజకీయాల్లో కాంగ్రెస్ సునామీ స్పష్టంగా కనిపించిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, స్పష్టం చేశారు.

వికారాబాద్ మునిసిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ దక్కించుకోవడంతో శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద భారీ సంబరాలు నిర్వహించారు. టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి, 'జై కాంగ్రెస్' నినాదాలతో ప్రాంతం మార్మోగిపోయింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్, సర్పంచ్ రామేశ్వర్ లు మాట్లాడుతూ, "ప్రజలు అభివృద్ధికి, నమ్మకానికి ఓటు వేశార నీ ఇది సాధారణ విజయం కాదు... ప్రజా తీర్పు అని కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి ఇది ఘన సాక్ష్యం" అని స్పష్టం చేశారు. గడ్డం ప్రసాద్ కుమార్ నాయకత్వంలో రాష్ట్రంలో సాగుతున్న ప్రజా ప్రాధాన్యత పాలనకే ప్రజలు మద్దతు తెలిపారని పేర్కొన్నారు.

కార్యకర్తలు ఆనందోత్సాహాలతో నృత్యాలు చేస్తూ విజయాన్ని జరుపుకున్నారు. ప్రమాణ స్వీకారం మాత్రమే మిగిలి ఉండగా, ఇప్పటికే కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు ఆకాశాన్నంటుతున్నాయి తెలిపారు. "ప్రజల ఆశలు నెరవేర్చే దిశగా కొత్త చైర్మన్ అనన్య కృషి చేస్తారు. వికారాబాద్ అభివృద్ధిలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

వికారాబాద్ మునిసిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఈ విజయం జిల్లా రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేసిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపై, ప్రత్యర్థి పార్టీల్లో ఆత్మపరిశీలన ప్రారంభమైంద నీ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్లూర్ సర్పంచ్ పరశురాం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దివాకర్,అబ్రహం, జాఫర్, రాకేష్, నాపరి రాజు, పాండురంగారెడ్డి, అనంత్ రెడ్డి, అనంతయ్య, నందు ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ గడ్డ -- పద్మక్క అడ్డాలి

### -కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం.

### -నోటితో కాదు... కోదాడ ప్రజలు ఓటుతో ప్రతిపక్షాలకు సమాధానం ఇచ్చారు.

### -ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.



కోదాడ, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర) : కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో కోదాడ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. అభివృద్ధి, నమ్మకం, పారదర్శక పాలనకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఘనవిజయం దిశగా నిలబెట్టారు. ఈ విజయం కేవలం పార్టీదే కాదు కోదాడ ప్రజాస్వామ్య చైతన్యానికి నిదర్శనం. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు అనేక రకాల విమర్శలు, అపోహలు సృష్టించేందుకు ప్రయత్నించినప్పటికీ, కోదాడ ప్రజలు వాటిని నమ్మలేదు. నోటితో కాదు... తమ అమూల్యమైన ఓటుతో సరైన సమాధానం ఇచ్చారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మార్గదర్శకత్వం, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయకత్వం మరియు పార్టీ శ్రేణుల కృషి ఫలితంగా ఈ విజయాన్ని సాధించగలిగాం. ప్రజల ఆశయాలకు అనుగుణంగా కోదాడను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం మా ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. కోదాడ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తామని, ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా పారదర్శక పరిపాలన అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఉప సర్పంచ్

మల్లూర్, ఫిబ్రవరి 13 విజన్ ఆంధ్ర : మండలంలోని కొయ్యూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన గుంటి సదవలి కుటుంబాన్ని కొయ్యూరు ఉప సర్పంచ్ లకావత్ సవేందర్ శుక్రవారం పరామర్శించి ప్రగడ సంతాపాన్ని తెలియజేస్తూ 25 కేజీల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. అలాగే బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు కొలకాని రవళి, పంతకాని శేషివర్ధన్, లకావత్ లక్ష్మి -తిరుపతి, ఎడ్ల మధుసూదన్, గ్రామ పెద్దలు గుంటి రమేష్, లస్మయ్య, శ్రీనివాస్, బాపు, వెల్పుల మల్లేష్, లచ్చయ్య, రామచంద్రు, దేవేందర్, పోచయ్య, వెంకటి, తరుణ్, నాగరాజు, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ గెలుపు అభ్యర్థుల వివరాలు.

నారాయణఖేడ్ ఫిబ్రవరి 13 ( విజన్ ఆంధ్ర ): నారాయణఖేడ్ మున్సిపాలిటీలో 15 వార్డ్ లకు గాను గెలుపొందిన వారి వివరాలు...

1 వ వార్డు.. బీజేపీ...రామ కృష్ణ
2 వ వార్డు..కాంగ్రెస్...సురేఖ
3 వ వార్డు..దీ=ా... స్వప్న షెట్కార్
4 వ వార్డు..కాంగ్రెస్..దారం శంకర్
5 వ వార్డు..కాంగ్రెస్..మహేష్ చౌహాన్
6 వ వార్డు...కాంగ్రెస్ భగవాన్ లక్ష్మణ్
7 వ వార్డు...దీ=ా.. విజయ్ బుజ్జి.
8 వ వార్డు..కాంగ్రెస్...నగేష్ షెట్కార్
9 వ వార్డు..కాంగ్రెస్...బాణపురం రాజు
10 వ వార్డు..కాంగ్రెస్... ఫారీనా బేగం
11 వ వార్డు..కాంగ్రెస్..రుక్మిణి గోపాల్ రెడ్డి.
12 వ వార్డు.. కాంగ్రెస్..షేరు ఖాన్
13 వ వార్డు..కాంగ్రెస్...వివేకానంద
14 వ వార్డు....కాంగ్రెస్..షాజియా తరనుమ్
15 వ వార్డు..దీ=ా... రూబినా నజీబ్...
విజయం సాధించారు..
కాంగ్రెస్...11
BRS..3..
బీజేపీ..1

# ఆదిలాబాద్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాదే

ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): ఆదిలాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. శుక్రవారం బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో స్థానిక నాయకులు, నూతనంగా గెలిచిన మున్సిపల్ కౌన్సిలర్ మెంబర్ లతో కలిసి మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ మునిసిపల్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించిన పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయం సాధించిన అభ్యర్థులను క్యాంపులో ఆయన ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణముగా ఆదిలాబాదును తీర్చిదిద్దామన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీ పై బిజెపి జెండా ఎగరటం శుభ పరిణామం అని అన్నారు. కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# దాహగంలో నీటి సమస్య పరిష్కారం



- నూతన సర్పంచ్ చొరవతో బోరు బావి ఏర్పాటు

తానూర్, ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర): మండలంలోని దాగం గ్రామంలో నెలకొన్న నీటి ఎద్దడిని పరిష్కరించేందుకు నూతన సర్పంచ్ జి. సాయినాథ్ కీలక అడుగు వేశారు, ముఖ్యంగా మైనారిటీ ఈద్గా సమీపంలో నీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండటాన్ని గమనించిన ఆయన, తన అధ్యక్షతన అక్కడ నూతనంగా బోరు బావి వేయించారు, గ్రామస్తుల అవసరాలే ధ్యేయంగా పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు, తమ సమస్యపై తక్షణమే స్పందించి బోరు వేయించినందుకు స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# హుస్నాబాద్ మున్సిపల్ పై ఎగిరిన కాంగ్రెస్ జెండా

16కాంగ్రెస్, 4బిఆర్ఎస్ కౌన్సిలర్ల స్థానాల్లో గెలుపు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 13: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికలు ఈ నేల 11వ తేదిన జరుగగా బుధవారం రోజున జరిగిన ఓట్ల లెక్కింపులో హుస్నాబాద్ మున్సిపల్ లో కాంగ్రెస్ 16,బిఆర్ఎస్ 4కౌన్సిలర్ స్థానాలు దక్కించుకున్నాయి.ఈ ఎన్నికల్లో మున్సిపల్ ఎన్నికల ప్రచారం మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ ల ఆధ్వర్యంలో అభ్యర్థులు ఇంటిటికి తిరుగుతూ నువ్వా నేనా అన్నట్టు ప్రచారం నిర్వహించారు.బుధవారం రోజున వెలువడిన ఫలితాలలో కాంగ్రెస్ కౌన్సిలర్లుగా1,2,3,4,5,6,7,8,10,11,12,14,15,16,19,20 కౌన్సిలర్లు గెలుపొందారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లుగా 9,13,17,18 వార్డులలో గెలుపొందారు.గతంలో రెండు సార్లు హుస్నాబాద్ మున్సిపల్ పీఠం బిఆర్ఎస్ దక్కించుకోగా ఈసారి తొలిసారిగా తెలంగాణ వచ్చిన తర్వాత కాంగ్రెస్ 16 కౌన్సిలర్ సీట్లు గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేసింది.దింతో మంత్రి పొన్నం తన సత్తా చాటుకున్నారు.1వ వార్డులో చిన్నబోయిన అనూష,కాంగ్రెస్ 2లో బూరుగు లత కాంగ్రెస్ 3లో కొండ రజిత కాంగ్రెస్, 4లో పిల్లి తిరుపతి కాంగ్రెస్, 5లో బోలిశెట్టి రాజు కాంగ్రెస్ 6లో భూక్య సంపత్ నాయక్ కాంగ్రెస్ 7లో చిత్తారి పద్మ కాంగ్రెస్ 8లో కేశవేణి రజిత కాంగ్రెస్, 9లో గడిపె సంపత్ టిఆర్ఎస్, 10లో సావుల మంజుల కాంగ్రెస్, 11లో పూదరి వరప్రసాద్ కాంగ్రెస్, 12లో కేశవేణి రమేష్ కాంగ్రెస్, 13లో బొల్లి శ్రీనివాస్ టిఆర్ఎస్, 14లో దండి లక్ష్మి కాంగ్రెస్,ఆకుల రజిత కాంగ్రెస్,16లో వైద్యం కిరణ్ కాంగ్రెస్ 17లో గాదెపాక రవీందర్ టిఆర్ఎస్, 18లో వాల సుప్రజ టిఆర్ఎస్, 19లో బత్తుల స్వరూప కాంగ్రెస్,20లో గోపాగోని శోభన్ కాంగ్రెస్ అభ్యర్థులు కౌన్సిలర్లుగా గెలుపొందారు.

# అలంపూరు నియోజకవర్గంలో మూడు మున్సిపాలిటీల ఫలితాలు

అలంపూర్ ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరు నియోజకవర్గంలో మూడు మున్సిపాలిటీలలో అయిజ మున్సిపాలిటీ 20 వార్డులు బిఆర్ఎస్ పార్టీ 13 గెలుపొందినది.కాంగ్రెస్ పార్టీ 07 గెలుపొందినది.వడ్డేపల్లి మునిసిపాలిటీ 10 వార్డులు బిఆర్ఎస్ పార్టీ 01 గెలుపొందినది.కాంగ్రెస్ పార్టీ 01 వార్డులు గెలుపొందినది. ఫార్వర్డ్ బ్లాక్ 8 వార్డులు గెలుపొందినది అలంపూర్ మునిసిపాలిటీ 10 వార్డులు కాంగ్రెస్ పార్టీ 05 వార్డులు గెలుపొందినది,బిఆర్ఎస్ పార్టీ 05 వార్డులు గెలుపొందినది.అలంపూర్ మున్సిపాలిటీలో చెరో 5 స్థానాలు గెలుచుకున్న బిఆర్ఎస్, కాంగ్రెస్..

# ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



అనంతగిరి, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు శుక్రవారం సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం, కందిబండ గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు ,మండల ఇంచార్జులు కూరపాటి సునీల్ మాదిగ, పగిడి కత్తుల ఈదయ్య మాదిగ, బాల చంద్రు మాదిగ,బచ్చకురి ప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో ఆ గ్రామ నూతన కమిటీని అధ్యక్షుడిగా మాతంగి సుధాకర్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడులను వారు ఖండించారు. కోదాడ పట్టణంలో కర్ల రాజేష్ అనే దళితుడిపై దాడి జరిపి ప్రాణాలు పోవడానికి కారణమైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి కోరారు. ఈ విషయంపై సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు త్వరలోనే కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగే విధంగా సభలు నిర్వహిస్తామని అన్నారు. ఈ నేపథ్యంలోనే గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ నాయకులు సభ్యులు కదలి రావాలని మాదిగల చైతన్యాన్ని చవిచూపే విధంగా కృషి చేయాలని వారి పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా మాదిగల ఉద్ధారతకు పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ ఆదేశాలతో నూతన కమిటీని మాదిగల అభ్యున్నతికి పాటుపడే విధంగా కృషి చేస్తామని తెలిపారు. మాదిగలంతా ఏక గొంతుతో జాతి అభివృద్ధి పదంలో నడిపించడానికి మందకృష్ణ మాదిగ శ్రమిస్తున్నారని ఆయన శ్రమకు ఫలితంగా మరో మారు దళితులపై దాడి చేయాలంటే వెన్నులో వణుకు పుట్టించే విధంగా దప్పుల దరువు దమ్మెంటో చూపించాలని అన్నారు. ఈ మేరకు పలు గ్రామాల నూతన కమిటీలు ఎంఆర్పిఎస్ సభ్యులు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఉపాధ్యక్షుడిగా నకిరేకంటి మధు ,ప్రధాన కార్యదర్శి మాతంగి సురేష్, ప్రచార కార్యదర్శి మాతంగి చెన్నయ్య, కోశాధికారి పోలే శ్రీనాథ్, కార్యదర్శి కొండ్రు లెనిన్ లతోపాటు సహాయం కార్యదర్శిలుగ మెరిగా వెంకటేష్, పేరుపంగు రామ్ చరణ్, మేరిగ పవన్, పోలే రాజశేఖర్, సురేందర్,నారకట్ల రాజేష్,పోలే తిరపయ్య,ఉబ్బపల్లి సురేందర్, కొండ్రు శ్రీను లతో నూతన కమిటీ నీ ప్రకటించారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ.

అనంతగిరి, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): అనంతగిరి మండలంలోని గోండ్రియాల గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. వివిధ హోదాలలో విద్యార్థులు అధికారులుగా వ్యవహరించి అబ్బురపరిచారు. మరో పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దారెల్లి నాగలక్ష్మి వేణు విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు. వారు భవిష్యత్తుకు పునాదులు పాఠశాల దశనుండే అమర్చుకోవాలని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగే విధంగా ప్రతి ఒక్కరూ చదువుకోవాలని కోరారు. విద్యార్థి దశ నుండే మంచి లక్షణాలు అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ మేరకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ప్రశాంతంగా ముగిసిన ఓట్ల లెక్కింపు.!

## - పరిశీలించిన జిల్లా కలెక్టర్

మిర్యాలగూడ,ఫిబ్రవరి 13,( విజన్ ఆంధ్ర): మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం నిర్వహించిన మిర్యాలగూడ, నందికొండ (నాగార్జునసాగర్), హాలియా మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. ఓట్ల లెక్కింపు కోసం అధికారులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేపట్టారు. హాలియా, నాగార్జునసాగర్ ల ఓట్ల లెక్కింపు కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయగా, మిర్యాలగూడ మున్సిపాలిటీకి రెండు గోడౌన్లలో లెక్కింపు ఏర్పాట్లు చేశారు. హాలియా నాగార్జునసాగర్లలో కేవలం 12 వార్డులు మాత్రమే ఉండటంతో మధ్యాహ్నం 12 గంటల వరకే ఫలితాలు తేలిపోయాయి. గ్రేడ్ వన్ మున్సిపాలిటీ అయిన మిర్యాలగూడలో 48 వార్డులు ఉండటంతో 49 టేబుళ్ల తో లెక్కింపు కార్యక్రమం కొనసాగగా రెండు గంటలకు పూర్తి ఫలితాలు వచ్చేశాయి. కలెక్టర్ పరిశీలన :- ఓట్ల లెక్కింపు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ పరిశీలించారు. ఏర్పాట్లను, లెక్కింపు జరుగుతున్న తీరును, ఆన్లైన్లో నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ



సంఘటన జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, అడిషనల్ ఎస్పీ రమేష్, మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్,మిర్యాలగూడ తహసిల్దార్ పి.శ్రీనివాస్, పలుశాఖల అధికారులు,సిబ్బంది ఉన్నారు.

# సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు

## - దామెర్ల పల్లి గ్రామ పంచాయతీ లోని నాం దార్ ఖాన్ పేట గ్రామంలో సదస్సు

## - సేంద్రీయ వ్యవసాయంతోనే అధిక లాభాలు: డా.రాజవర్ధన్

షాబాద్ ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర): వెల్నెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షాబాద్ మండల పరిధిలోని నాందార్ ఖాన్ పేట గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సుకు గ్రామ సర్పంచ్ చైతన్య కృష్ణారెడ్డి అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో ఏకలవ్య ఆర్గానిక్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రాజవర్ధన్, రైతులకు ప్రకృతి సేంద్రీయ వ్యవసాయ విధానాలు, బీజామృతం, జీవామృతం, ఘనజీవామృతం వంటి ఆర్గానిక్ ద్రావణాల తయారీ విధానాలు గురించి సమగ్ర అవగాహన కల్పించారు. ఈ ద్రావణాలను ప్రత్యక్షంగా తయారు చేసి చూపిస్తూ వాటి ప్రయోజనాలను వివరణాత్మకంగా వివరించారు. రైతులు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, వారి సందేహాలను నివృత్తి చేశారు.ప్రకృతి సేంద్రీయ వ్యవసాయం ద్వారా రైతులు పంటల



ఉత్పత్తిలో ఖర్చులను తగ్గించుకుంటూ, ఆరోగ్యకరమైన పంటలు ఉత్పత్తి చేయగలుగుతారని, తద్వారా వారి ఆదాయాన్ని పెంచుకోవచ్చని ఈ కార్యక్రమం లో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్నెస్ ఫౌండేషన్ సి ఎస్ ఆర్ హెడ్ శ్రీమతి సురేఖ, అసిస్టెంట్ మేనేజర్లు పవన్ కుమార్, భద్రయ్య, శ్వేత, ఉప సర్పంచ్ దయాకర్ చారి, గ్రామ కార్యదర్శి విజయ్ భాస్కర్, కరోభార్ సురేందర్ పాల్గొన్నారు. గ్రామంలోని రైతులు ఈ సదస్సుకు హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమం ప్రకృతి,సేంద్రీయ వ్యవసాయ విధానాలను ప్రోత్సహించేందుకు గ్రామాభివృద్ధికి, వ్యవసాయ రంగంలో సుస్థిర పద్ధతులను అంగీకరించేందుకు కీలకమైన అడుగు నిలిచిందని ఆశిద్దాం.

# కల్వకుర్తి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా

## 22 వార్డుల్లో 13 స్థానాలు గెలుపు -- స్వల్ప మెజార్టీలతో ఉత్కంఠభరిత ఫలితాలు

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), ఫిబ్రవరి 13 : కల్వకుర్తి మున్సిపాలిటీలో జరిగిన రెండో సాధారణ ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలువడ్డాయి. మొత్తం 22 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 13 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజార్టీతో మున్సిపాలిటీని కైవసం చేసుకుంది. బీజేపీ 5 స్థానాలు, బీఆర్ఎస్ 3 స్థానాలు దక్కించుకోగా, ఒక వార్డులో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో పలు వార్డుల్లో హోరాహోరీ పోరు నెలకొంది. ముఖ్యంగా 10వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఎజాస్ కేవలం ఒక ఓటు తేడాతో విజయం సాధించడం ఉత్కంఠ రేపింది. మరోవైపు 20వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి 510 ఓట్ల భారీ మెజార్టీతో గెలవడం విశేషంగా నిలిచింది.

వార్డు వారీగా ఫలితాలు

1వ వార్డు -- బీజేపీ శ్రీరాములు (35 ఓట్లు)
2వ వార్డు -- బీజేపీ రేణుక (182 ఓట్లు)
3వ వార్డు -- బీఆర్ఎస్ రాము కేతావత్ (29 ఓట్లు)
4వ వార్డు -- కాంగ్రెస్ హుమ్లి హనుమ నాయక్ (116 ఓట్లు)
5వ వార్డు -- కాంగ్రెస్ కరుణాకర్ రెడ్డి (201 ఓట్లు)
6వ వార్డు -- కాంగ్రెస్ పుట్ట రేణుక (118 ఓట్లు)
7వ వార్డు -- కాంగ్రెస్ రత్నమాల ఆనంద్ కుమార్ (425 ఓట్లు)
8వ వార్డు -- స్వతంత్ర కోడెల లలిత గణేష్ (16 ఓట్లు)
9వ వార్డు -- కాంగ్రెస్ ఎల్లమ్మ చిత్తారి (122 ఓట్లు)
10వ వార్డు -- కాంగ్రెస్ ఎజాస్ (1 ఓటు)
11వ వార్డు -- బీజేపీ ఎనుగొండ రామకృష్ణ (7 ఓట్లు)
12వ వార్డు -- బీజేపీ గుర్రాల జ్యోతి రాంభూపాల్ రెడ్డి (65 ఓట్లు)
13వ వార్డు -- బీజేపీ నరసింహ (63 ఓట్లు)
14వ వార్డు -- బీఆర్ఎస్ బావండ్ల మంజుల (124 ఓట్లు)
15వ వార్డు -- కాంగ్రెస్ కుడుముల అస్మిత చంద్రకాంత్ రెడ్డి (360 ఓట్లు)
16వ వార్డు -- కాంగ్రెస్ లలిత కిరణ్ కుమార్ రెడ్డి (52 ఓట్లు)
17వ వార్డు -- కాంగ్రెస్ షాన్ వాజ్ ఖాన్ (119 ఓట్లు)
18వ వార్డు -- కాంగ్రెస్ నాజియ మక్బుల్ (82 ఓట్లు)
19వ వార్డు -- బీఆర్ఎస్ షాహెద్ (32 ఓట్లు)
20వ వార్డు -- కాంగ్రెస్ చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి (510 ఓట్లు)
21వ వార్డు -- కాంగ్రెస్ మబ్బు రామరాజు (159 ఓట్లు)
22వ వార్డు -- కాంగ్రెస్ రాజేష్ (101 ఓట్లు)

మొత్తంగా కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ లభించడంతో చైర్పర్సన్ పదవిపై ఆసక్తి నెలకొంది. ఎన్నికల ఫలితాలు పట్టణ రాజకీయాల్లో కొత్త మార్పులకు దారితీయనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అవగాహనతోనే కుష్టు నివారణ సాధ్యం

ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): ప్రజలందరూ అవగాహన కలిగి ఉంటేనే కుష్టు వ్యాధి నివారణ సాధ్యం అవుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. శుక్రవారం మావల మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో కుష్టు నివారణ పక్షోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుష్టు వ్యాధిపై ప్రజలు అపోహలు వీడి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. శరీరంపై పాలిపోయిన రాగి రంగు గల మొద్దు బారిన మచ్చలు ఎవరికైనా ఉన్నట్లయితే కుష్టు వ్యాధిగా అనుమానించి సమీపంలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో కుష్టు వ్యాధికి మందులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. 2027 సంవత్సరం వరకు భారతదేశాన్ని కుష్టు రహిత భారత దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రతి ఏడాది రెండు సార్లు ఇంటింటా సర్వే నిర్వహించడంతోపాటు, పక్షోత్సవాల్లో భాగంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కుష్టు నివారణ అధికారి డాక్టర్ ఈశ్వర్ రాజ్, అంకోలి పిహెచ్సి వైద్యులు డాక్టర్ సర్ఫరాజ్, డీపీఎంవో రమేష్, వామన్ రావు, ఆరోగ్య పర్యవేక్షకులు సుభాష్ సురేష్, ప్రిన్సిపల్ గోపాల కిషన్, శిరీష, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ఘనంగా వీడ్కోలు పార్టీ



మర్పల్లి,ఫిబ్రవరి 13, (విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల/కళాశాలలో 2025--26 విద్యాసంవత్సరానికి సంబంధించిన పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుక్రవారం పాఠశాలలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి జి. ప్రమీల మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాల్లో పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ అత్యంత కీలక దశలని పేర్కొన్నారు. ఈ దశలో క్రమశిక్షణతో, పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ భవిష్యత్తును చక్కగా నిర్మించుకుని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వీడ్కోలు పొందుతున్న విద్యార్థులు తమ పాఠశాల అనుభవాలను, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని స్మరించుకుంటూ భావోద్వేగంతో మాట్లాడారు. కొందరు విద్యార్థులు తమ జ్ఞాపకాలను పంచుకోవడంతో సభలో హృద్యమైన వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులతో పాటు ఆదర్శ పాఠశాల/కళాశాల ఉపాధ్యాయ బృందం, బోధనేతర సిబ్బంది మరియు ఇతర తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, హృద్యంగా ముగిసింది.

# కాంగ్రెస్ ఖాతాలో మిర్యాలగూడ మున్సిపాలిటీ

**- 48 వార్డులకు గాను 31 స్థానాల్లో జయకేతనం,**

**- బి ఆర్ ఎస్ 14, బిజెపి 1,ఇతరులు 2 స్థానాల్లో విజయం**



మిర్యాలగూడ, ఫిబ్రవరి 13,( విజన్ ఆంధ్ర): మిర్యాలగూడ మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ మిర్యాలగూడ మున్సిపాలిటీనీ కైవసం చేసుకుంది. శుక్రవారం మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు లో ఫలితాలు అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వచ్చాయి. జిల్లా సహాయ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ ఫలితాలను వెల్లడించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో మొత్తం 48 వార్డులు ఉండగా, అందులో 31 వార్డులను కాంగ్రెస్ హస్త గతం చేసుకుంది. 14 వార్డులలో బిఆర్ఎస్, ఒక స్థానంలో బిజెపి, ఏఐఎఫ్ బి నుంచి ఒకరు, స్వతంత్రులుగా ఒకరు గెలుపొందారు. వార్డుల వారీగా ఫలితాలు, మెజారిటీ ఈ విధంగా ఉంది. 1వ, వార్డ్ గడ్డం దీపిక ( బి ఆర్ ఎస్ )220 ఓట్ల మెజార్టీ, 2వ, వార్డ్ గుడిసె జానకమ్మ (బి ఆర్ ఎస్)45 ఓట్ల మెజార్టీ, 3వ, వార్డ్ బంటు పద్మ ( కాంగ్రెస్ )115 మెజార్టీ,

4వ,వార్డ్ పుట్టపాక శీను (ఏ ఐ ఎఫ్ బి ) 31 మెజార్టీ,

5వ,వార్డ్ లావూరి అరుణ (బి ఆర్ ఎస్ )55మెజార్టీ, 6వ,వార్డ్ ఆడోతు అశోక్ ( కాంగ్రెస్ )167 మెజార్టీ,

7వ,వార్డ్ సందేశి రజిని (బి ఆర్ ఎస్ )676 మెజార్టీ, 8వ వార్డ్ ఆంగోతు చక్రపాణి ( కాంగ్రెస్ )247 ఓట్ల మెజార్టీ,9వ, వార్డ్ అవుట శ్రీనివాస్ ( కాంగ్రెస్ )287 ఓట్ల మెజార్టీ,10వ, వార్డ్ తిరుమలగిరి గీత (కాంగ్రెస్ )171 ఓట్ల మెజార్టీ,11వ, వార్డ్ మర్రి అంజిబాబు( బి ఆర్ ఎస్ )35 ఓట్ల మెజార్టీ,

12వ, వార్డ్ దీరావత్ స్వర్ణ ( కాంగ్రెస్ )285 ఓట్ల మెజార్టీ,13వ, వార్డ్ తిరుమలగిరినాగేందర్(బి ఆర్ ఎస్ )608 ఓట్ల మెజార్టీ,14వ,వార్డ్ వడ్డేపల్లి శ్రీను (బి ఆర్ ఎస్ )69 ఓట్ల మెజార్టీ,

15వ, వార్డ్ ఆర్క్ శ్రీజ ( కాంగ్రెస్ ) 92 ఓట్ల మెజార్టీ,16వ, వార్డ్ జన్నపాల సునీత (బి ఆర్ ఎస్ )40 ఓట్ల మెజార్టీ,

17వ, వార్డ్ నూకల కవిత ( కాంగ్రెస్ )242 ఓట్ల మెజార్టీ, 18వ,వార్డ్ బూడిద సైదులు ( కాంగ్రెస్ )1 ఓటు మెజార్టీ, 19వ, వార్డ్ ఎర్రమళ్ళ దినేష్ (బి ఆర్ ఎస్ )753 ఓట్ల మెజార్టీ,

20 వ,వార్డ్ దేశిడి శ్రీలేఖ ( కాంగ్రెస్ )435 ఓట్ల మెజార్టీ,21వ, వార్డ్ వెలుగు ఇందిర ( బీజేపీ ) 327 ఓట్ల మెజార్టీ,

22వ వార్డ్ పద్మశెట్టి లక్ష్మి ( బి ఆర్ ఎస్ )127 ఓట్ల మెజార్టీ, 23వ, వార్డ్ ఎండి ఇలియాస్ (బి ఆర్ ఎస్ )674 ఓట్ల మెజార్టీ,

24వ,వార్డ్ తిరంశెట్టి సీత (బి ఆర్ ఎస్)327 ఓట్ల మెజార్టీ ,25వ వార్డ్ ఆడోత్ మనోజ్ ( కాంగ్రెస్ )399 ఓట్ల మెజార్టీ,

26వ,వార్డ్ పొదిల నిక్షిత్ ( ఇండిపెండెంట్ )118 ఓట్ల మెజార్టీ ,

27వ, వార్డ్ గొట్టెముక్కుల ఝాన్సీ ( కాంగ్రెస్ )317 ఓట్ల మెజార్టీ,28వ, వార్డ్ గంగుల బిక్షం ( బి ఆర్ ఎస్ )641 ఓట్ల మెజార్టీ,

29వ,వార్డ్ షేక్ జావీద్ ( కాంగ్రెస్ )1113 ఓట్ల మెజార్టీ,30వ,వార్డ్ ఆలగడప విజయ కుమారి ( కాంగ్రెస్ )152 ఓట్ల మెజార్టీ,31వ వార్డ్ చిలుకూరి సుధా ( కాంగ్రెస్ )489 ఓట్ల మెజార్టీ,32వ వార్డ్ మహమ్మద్ హమీదుద్దీన్ ( కాంగ్రెస్ )173 ఓట్ల మెజార్టీ,33వ, వార్డ్ షేక్ సాహేర బేగం ( కాంగ్రెస్) 58 ఓట్ల మెజార్టీ,34వ, వార్డ్ దైద స్వప్న ( కాంగ్రెస్ )190 ఓట్ల మెజార్టీ,35వ,వార్డ్ దైద సోంసుందర్( కాంగ్రెస్ ) 399 ఓట్ల మెజార్టీ,

36వ, వార్డ్ షేక్ ఆరీఫా అబ్దుల్లా ( కాంగ్రెస్ )339 ఓట్ల మెజార్టీ,

37వ వార్డ్ పెద్ది శ్రీనివాస్ (బి ఆర్ ఎస్ )28 ఓట్ల మెజార్టీ, 38వ వార్డ్ కోడిరెక్క భవాని ( కాంగ్రెస్ )367 ఓట్ల మెజార్టీ,39వ,వార్డ్ మహమ్మద్ అబ్దుల్ సలీం ( కాంగ్రెస్ )509 ఓట్ల మెజార్టీ,40వ, వార్డ్ మిట్టపల్లి శ్రీదేవి ( కాంగ్రెస్ )39 ఓట్ల మెజార్టీ,41వ,వార్డ్ గుడిపాటి శిరీష ( కాంగ్రెస్ )763 ఓట్ల మెజార్టీ,42వ, వార్డ్ సోమగాని చంద్రకళ ( కాంగ్రెస్ )14 ఓట్ల మెజార్టీ,43వ,వార్డ్ మహమ్మద్ షభానాబేగం ( కాంగ్రెస్)416 ఓట్ల మెజార్టీ,44వ, వార్డ్ మలగం రమేష్ ( కాంగ్రెస్ )535 ఓట్ల మెజార్టీ,45వ, వార్డ్ బంటు వెంకటేశ్వర్లు ( కాంగ్రెస్ ) 742 ఓట్ల మెజార్టీ,46వ, వార్డ్ బంటు శ్రీను ( కాంగ్రెస్ ) 448 ఓట్ల మెజార్టీ

47వ, వార్డ్ ఫరూఖ్ మహమ్మద్ ( కాంగ్రెస్ ) 542 ఓట్ల మెజార్టీ,

48వ, వార్డ్ పందిరి అనిత ( కాంగ్రెస్ )604 ఓట్ల మెజార్టీ తో గెలుపొందినట్లు అధికారులు వెల్లడించారు. గెలుపొందిన అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తల రాకతో ఆయా పార్టీ కార్యాలయాలు కోలాహలంగా మారాయి. గెలుపొందిన విజేతలకు అభినందనలు వెల్లువెత్తాయి.

# షాపూర్ నగర్ లో ఘనంగా కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు



**- మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులకు శుభాకాంక్షలు**

**- జిహెచ్ఎంసి ఎన్నికల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని కూన శ్రీనివాస్ గౌడ్ స్పష్టం**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): రాష్ట్రవ్యాప్తంగా వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఘనవిజయం సాధించిన నేపథ్యంలో షాపూర్ నగర్‌లో విజయోత్సవ సంబరాలు ఉత్సాహంగా నిర్వహించారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆదేశాల మేరకు షాపూర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరాల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచాలు కాల్చి, మిఠాయిలు పంచి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయ ఢంకా మోగించడంతో కార్యకర్తల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి లభించిన ప్రజా మద్దతు భవిష్యత్తు రాజకీయాలకు దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో సాధించిన విజయాన్ని ప్రజల ఆశయాలకు ప్రతీకగా భావిస్తున్నామని అన్నారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి జెండాను ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇంతటి భారీ విజయానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్యాలెట్ పేపర్లో లభ్యమైన వినతుల వెల్లువ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): మిర్యాలగూడ మున్సిపాల్టీ ఎన్నికల కౌంటింగ్ ప్రకిరయలో 48 వార్డు బాక్సో బ్యాలట్ పేపర్తో పాటు 49 చిట్టీలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. లభ్యమైన చిట్టీలలో ఓ కాంగ్రెస్ ప్రభుత్వమా మేము రిటైర్మెంట్ అయియ 15 నెలులు గడిచింది. మాకు రావాల్సిన, చెల్లించాల్సిన డబ్బులు ఏ ఒక్క పైసా కుడా ఇవ్వలేదు.అనేక ఇబ్బందులు పడుతూ అనారోగ్యం పాలవుతు ఆసుపత్రులోమెరుగైన వైద్యం చేయించుకోలేక ఇప్పటి వరకు 62 మంది చనిపోయారు. అందుకే బాధతో మేము చనిపోకముందే మా డబ్బులు మాకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాం అని రాసారు. మరి కొంతమంది మెయిన్ రోడ్ విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన తమకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ పలు చిట్టీలు బాక్సోవేసినట్లు అధికారులు గుర్తించారు.

# దుండిగల్ సర్కిల్‌లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్

## - రోడ్డుపై చెత్త వేస్తే కఠిన చర్యలు

## - మావెల్ సూపర్ మార్కెట్‌కు రూ. 5,000 జరిమానా

దుండిగల్, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): దుండిగల్ సర్కిల్ పరిధిలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమం భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జాయింట్ కమిషనర్ యాదగిరి రావు బహదూర్‌పల్లిలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా బహదూర్‌పల్లిలోని మావెల్ సూపర్ మార్కెట్ యాజమాన్యం రోడ్డుపై చెత్త వేయడం గుర్తించి రూ. 5,000 జరిమానా విధించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారబోసే వారిపై ఇకముందు కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రహదారుల ఇరువైపులా పేరుకుపోయిన చెత్తకుప్పలు, పిచ్చిమొక్కలు వెంటనే తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి నుండి సేకరించే చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి స్వచ్ఛ ఆటోలకు అందించే విధానంపై స్థానికులకు అవగాహన కల్పించారు. చెత్తను వర్గీకరించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు




తోడ్పడవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డీఈఈ అన్వేష్ రెడ్డి, ఏఈఈ అశోక్ కుమార్, పర్యావరణ ఇంజనీర్ సాత్విక్, మున్సిపల్ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లే బీజేపీ గెలుపు: దర్శనాల మల్లేష్



ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లే మునిసిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలుపొందారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ లౌకిక పార్టీలను కలుపుకోకపోవటం వల్లే భారతీయ జనతా పార్టీ మునిసిపల్ పీఠం కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. డబ్బు, కులం, మతంకు లొంగకుండా నిఖార్సైన ఓట్లు సిపిఎంకు పడ్డాయన్నారు. సిపిఎం పార్టీ ఈ ఎన్నికల్లో సైద్ధాంతిక రాజకీయ పోరాటం చేసిందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన సిపిఎం పార్టీ అభ్యర్థులకు ఓటు వేసిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. బీజేపీ విజయం లౌకిక వాదానికి భారత రాజ్యాంగానికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. పట్టణ ప్రజల ఆకాంక్షలైన సిమెంట్ పరిశ్రమ, విమానాశ్రయం, ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ వరకు రైల్వే లైన్ మంజూరు చేసి బీజేపీ చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చెట్లు లేనిదే బతుకు లేదు

**-మానవ జాతికి వెతుకే లేదు**

**-పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలి**

**-కళాశాల ప్రిన్సిపల్ వి విజయలక్ష్మి**



గంభీరావుపేట ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శుక్రవారం "తల్లి చెట్టు " పూజా కార్యక్రమాన్ని ఎకోక్లబ్, వృక్ష శాస్త్రం విభాగ అధ్యాపకులు సుచరణ్ ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్.వి. విజయలక్ష్మి గారి అధ్యక్షతన "తల్లిచెట్ట పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అందులో భాగంగా మన ప్రాంతంలోని పెద్ద వృక్షాలను సంరక్షించడం ద్వారా ఎన్నో జీవరాసులకు ఆవాసం గాను, మృత్తిక సంరక్షణలోనూ, సకాలంలో వర్షాలు పడుటలోను తల్లి చెట్లు ఎంతగానో సహాయపడతాయని తెలియజేశారు. తదనంతరం అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థుల చేత పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్.డాక్టర్. ఎం. ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ పి ఓ. పాక ధర్మపురి,టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. శ్రావణ్ కుమార్, స్కాలర్షిప్ కోఆర్డినేటర్. డాక్టర్. ఎన్ ఆదివిష్ణు, డాక్టర్. కె.వి. బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్,మహేష్ జగన్నాథం,భార్గవి, దీపిక,రమ్య రవీందర్,శంకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

# బొంద్రేట్ గ్రామంలో ఏళ్లనాటి చేతి పంపునకు మోక్షం:

**-మరమ్మతు చేయించిన సర్పంచ్**



తానూర్, ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర): మండలం బొంద్రేట్ గ్రామంలో ఎన్నాళ్ళ నుండో నెలకొన్న మంచినీటి సమస్యకు నూతన పాలకవర్గం పరిష్కారం చూపింది,గత కొన్ని సంవత్సరాలుగా మూతపడి నిరుపయోగంగా ఉన్న చేతి పంపును నూతన సర్పంచ్ రవీందర్ పాటిల్ సిందే, ఉప సర్పంచ్ శివ బత్తి మరియు వార్డు సభ్యులు ప్రత్యేక చొరవతో మరమ్మతు చేయించారు, దీంతో గ్రామస్థుల సాగు,తాగునీటి కష్టాలు తీరాయి, ప్రజల దాహం తీర్చిన ప్రజాప్రతినిధులపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నమ్మకాన్ని వమ్ము చెయ్యను వార్డు అభివృద్ధికి కృషి చేస్తా



మెదక్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర న్యూస్): వార్డు ప్రజలు నామీద ప్రేమతో నమ్మకంతో గెలిపించిన వార్డు ప్రజలకుకృతజ్ఞతలు ఎన్నికల అప్పుడు వాగ్దానాలు మర్చిపోను అని మద్దిబోయన శృతి సంతోష్ అన్నారు. మున్సిపాల్ ఎన్నికలో 23 వార్డు అభ్యర్థి శృతి 47 ఓట్లుతో గెలుపుపొందరు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ హిందూ,ముస్లిం, క్రిస్టియన్స్ దసరా రంజాన్ క్రిస్మస్ పదుంగలకు మా వంతు సహాయం వుంటుదని వెల్లడించారు వార్డులోని ఇచ్చిన హామీలను నిలబెట్టుకుటం వార్డు అభివృద్ధి మా లక్ష్యం అని అన్నారు. గంతంలో పాలిచినా నాయకులు లాగా మాయమాటలుతో పబ్బం కట్టమని చెప్పారు. పెళ్లిళ్ల పేరటలకు టెంట్ ఫ్రీ గా ఇస్తుమని ఫ్రీగా మినిరల్ వాటర్ సదుపాయం ఇస్తామని పెన్షన్స్ సీసీ కెమెరాలు స్ట్రీట్ లైట్స్ సదుపాయాలను ఇస్తామని వివరించారు. మా విజయం అహర్నిశలు కృషికి వార్డు ప్రజలకు మహిళలకు యువతకి వృద్ధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సిఎం కప్ పోటీలను ప్రారంభించిన డిఈఓ శ్రీనివాస్ రెడ్డి..

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 13,విజన్ ఆంధ్ర: జెడ్పిహెచ్ఎస్ కొండపాక పాఠశాల లో శుక్రవారం సీఎం కప్ జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. బాక్సింగ్ పోటీలను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు గ్రామ సర్పంచ్ మంచాల నవీన శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్, పిడి నర్రా భాస్కర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పోటీలలో సిద్దిపేట జిల్లాలోని 50 మంది యువకులు, 30 మంది యువతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బాక్సింగ్ నిర్వాహకులు కృష్ణ, ప్రతాపరెడ్డి చక్కగా పర్యవేక్షించారనీ, క్రీడల అనంతరం విద్యార్థులకు మెడల్స్, కప్స్ బహుమతులు అందజేయబడ్డాయని ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్ తెలిపారు.



# ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

**కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ కొనసాగిన ఓట్ల లెక్కింపు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13 : జిల్లాలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో పూర్తైంది. జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు ఆర్మూర్, బోధన్, భీంగల్ మున్సిపాలిటీల పరిధిలో పోలైన ఓట్లను సంబంధిత కౌంటింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య లెక్కించారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన కౌంటింగ్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించగా, బోధన్ మున్సిపల్ కౌంటింగ్ విజయ మేరీ హైస్కూల్‌లో జరిగింది. ఆర్మూర్ మున్సిపల్ ఓట్ల లెక్కింపు ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, భీంగల్ మున్సిపాలిటీ కౌంటింగ్ భీంగల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో కొనసాగింది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి నేతృత్వంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ఎన్నికల అబ్జర్వర్ సీహెచ్. సత్యనారాయణ రెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితర అధికారులు కౌంటింగ్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించారు.
ఉదయం 7 గంటల నుంచే కౌంటింగ్‌కు సంబంధించిన సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఎన్నికల పరిశీలకులు, అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ నిర్వహించి, నిర్ణయించిన జాబితా ప్రకారం టేబుళ్ల వద్ద బాధ్యతలు కేటాయించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించి, అనంతరం స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి క్రమబద్ధంగా బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాళ్లకు తరలించారు. రౌండ్ల వారీగా ఫలితాలను ప్రకటించారు.
మధ్యాహ్నానికి బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల కౌంటింగ్ పూర్తికాగా, 60 డివిజన్లు ఉన్న నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌంటింగ్ సాయంత్రం వరకు కొనసాగింది. అన్ని విధానాలు పూర్తిగా పాటించిన తరువాత రిటర్నింగ్ అధికారులు రౌండ్ వారీగా ఫలితాలు వెల్లడించి, గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తదితర ఉన్నతాధికారులు కౌంటింగ్ కేంద్రాలను సందర్శిస్తూ ఏర్పాట్లను సమీక్షించారు. కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి నిషేధాజ్ఞలు అమలు చేశారు. అనుమతి ఉన్న సిబ్బందికే ఎంట్రీ పాసులు జారీ చేసి, క్షుణ్ణ తనిఖీల అనంతరం మాత్రమే లోపలికి అనుమతించారు. సెల్ ఫోన్లు, వీడియో కెమెరాలు పూర్తిగా నిషేధించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ట్రాన్స్కో సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. మొత్తం ప్రక్రియను పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేశారు.

# కౌన్సిలర్లుగా ముగ్గురూ క్లాస్మేట్స్.

చిట్యాల ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర); చిట్యాల మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 10న జరిగిన ఎన్నికల్లో చిట్యాల మున్సిపాలిటీలో 12 వార్డులు ఉన్నాయి.కౌన్సిలర్ అభ్యర్థులు వివిధ పార్టీల నుండి పోటీ చేయగా 1999 - 2000 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి విద్యార్థులు ముగ్గురు క్లాస్మేట్స్ కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేసి గురువారం వెలువడిన ఫలితాల లో విజయం సాధించారు.ఒకటవ వార్డు నుండి(స్వతంత్ర అభ్యర్థి)నాగిళ్ళ సుధాకర్( ట్రాన్స్ జెండర్),ఐదవ వార్డు నుండి (కాంగ్రెస్)గుండెబోయిన శ్రీ లక్ష్మి సైదులు,తొమ్మిదవ వార్డు నుండి(కాంగ్రెస్ )ఏర్పుల పరమేష్ లు గెలుపొందారు.ముగ్గురు చిట్యాల పట్టణంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదివిన వారు కావడం విశేషం.

# ఇంట్లో దొంగలు పడ్డారు

## బంగారు అభరణాలతో పాటు నగదు అపహరణ

సంగెం ఫిబ్రవరి 13 విజన్ ఆంధ్ర

మండలంలోని గవిచర్ల గ్రామంలో గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లో లేని సమయంలో నగదు, నగలు చోరీకి పల్పడ్డారు గ్రామంలోని ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్నటువంటి గాలి కొమురమ్మ భర్త సారంగం ఇంట్లో చోరీ జరిగింది. గాలి కొమరమ్మ కుటుంబ సభ్యులు వృత్తిరీత్యా వ్యవసాయం చేస్తుంటారు. వారు కుటుంబ సభ్యులతో కలిసి ఓ కార్యక్రమానికి వెళ్లారు. ఈ క్రమంలో గుర్తుతెలియని దుండగులు ఇంటి తాళం పగలగొట్టి ఉండడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. తీరా ఇంట్లోకి వెళ్లి చూడగా సామాగ్రి మొత్తం చిందర వందరంగా పడి ఉంది. బీరువాలో భద్రపరిచిన విలువైన వస్తువులు మాయమైనట్లు గుర్తించారు. ఇంట్లో ఉన్న బీరువాలో దయపడిన 2 తులాల నెక్లెస్, ఐదు గ్రాముల కమ్మలు, 22 తులాల పట్టీలు .గాలి కొమరమ్మ ఇంట్లో ఎవరూలేని సమయంలో రాత్రి ఇంటిలో బంగారం నగదు చోరీకి గురైనట్లు గుర్తించడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరుగుతున్నట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు

గజ్వేల్, 13 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. మొత్తం 20 వార్డులకు గాను బీఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని తన పట్టును నిరూపించుకుంది. పార్టీల వారీగా గెలుచుకున్న స్థానాలు: బీఆర్ఎస్: 11 వార్డులు, కాంగ్రెస్ : 07 వార్డులు, బీజేపీ : 01 వార్డు, స్వతంత్రులు : 01 వార్డు.

1. కప్ప మమత పోచయ్య, బీఆర్ఎస్
2. గోలి మమత సంతోష్, బీఆర్ఎస్
3. కాముని మురళి, బీఆర్ఎస్
4. రొట్టెల శ్రీనివాస్, బీజేపీ
5. మన్నే రూప వెంకటేష్, బీఆర్ఎస్,
6. బొగ్గుల స్వప్న సురేష్, బీఆర్ఎస్
7. మన్నే విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్
8. ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్
10. కోట బాబు రాజు, బీఆర్ఎస్
11. కొలిచేలిమేల భవానీ, బీఆర్ఎస్
12. నరసింహా రెడ్డి, కాంగ్రెస్
13. మర్కంటి భాగ్యలక్ష్మి, బీఆర్ఎస్
14. గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, కాంగ్రెస్
15. నక్క సంతోషి రాములు, కాంగ్రెస్
16. నాయిని సత్యలక్ష్మి, కాంగ్రెస్
17. కళ్యాణ్ కర్ పద్మా భాయి నర్సింగ రావు, బీఆర్ఎస్
18. మామిడి శ్రీదర్, బీఆర్ఎస్
19. గంగిశెట్టి చందన, బీఆర్ఎస్
20. అత్తెల్లి శ్రీనివాస్, స్వతంత్ర.



# ఐజ పట్టణ ప్రజలారా...నమస్కారం

## బిఆర్ఎస్ చైర్మెన్ అభ్యర్థి సియం.సురేష్

అలంపూర్ ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర) ?ఐజ మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీపై అచంచలమైన నమ్మకం ఉంచి, 20 వార్డులకు గాను 13 వార్డుల్లో మన అభ్యర్థులను గెలిపించి, అఖండ విజయాన్ని అందించిన ప్రతి ఒక్క ఓటరుకు, పట్టణ ప్రజలకు నా హృదయపూర్వక ధన్యవాదాలని బిఆర్ఎస్ చైర్మెన్ అభ్యర్థి సియం.సురేష్ తెలియజేశారు. ?గౌరవనీయులైన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు అమూల్యమైన సహకారం, మార్గదర్శకత్వంలో, అలాగే సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ మీరు అందించిన ఈ తీర్పు ఐజ పట్టణ అభివృద్ధికి బాటలు వేసింది. చైర్మన్ అభ్యర్థిగా నా (సి.ఎం. సురేష్) నాయకత్వంపై భరోసా ఉంచి, బిఆర్ఎస్ పార్టీని గెలిపించిన మీ అందరికీ మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటాము. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, నాయకులందరి సమన్వయంతో ఐజ పట్టణ ప్రగతి కోసం అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇస్తున్నాను.

విజయానికి కారకులైన ప్రజలకు, అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కోదాడలో కాంగ్రెస్ ఘనవిజయం..

## ఓటుతో ప్రతిపక్షాలకు సమాధానం.లి



కోదాడ, ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన తీర్పు ఇచ్చారు. అభివృద్ధి, పారదర్శక పాలనకు మద్దతుగా అభ్యర్థులను ఘనవిజయం దిశగా నిలబెట్టారు. ప్రతిపక్షాల విమర్శలను పక్కనబెట్టి ప్రజలు తమ ఓటుతోనే సమాధానం ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మార్గదర్శకత్వం, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నాయకత్వం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. కోదాడను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.

# 14వ వార్డు ప్రజల విజయమిది- కౌన్సిలర్ గుంటుకు లక్ష్మి శ్రీనివాస్



గజ్వేల్, 13 ఫిబ్రవరి 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో విజయం సాధించిన గుంటుకు లక్ష్మి శ్రీనివాస్ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆశీస్సులతో, వార్డు ప్రజల అండదండలతో ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ గెలుపును 14వ వార్డు ప్రజలకే అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. తనపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని ఎప్పటికప్పుడు గుర్తించి, పరిష్కరించే దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో రాత్రింబవళ్లు కష్టపడి తన గెలుపు కోసం సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరియు శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మేము ప్రజాస్వామికంగా వ్యవహరించాం

ఇప్పుడు పట్టణ ప్రాంతాల్లో బీజేపీ 2020 తో పోల్చుకుంటే చాలా స్థానాలు తగ్గిందని, గతంలో 290 వార్డుల్లో గెలిస్తే ఇప్పుడు 249 వార్డులు జీరో మున్సిపాలిటీ లు ఒక కార్పొరేషన్ గెలిచారన్నారు. తెలంగాణ వ్యాప్తంగా 90 శాతం కి పైగా కాంగ్రెస్ పార్టీ చైర్మన్లు ,మేయర్ లు , కార్పొరేటర్లు , కౌన్సిలర్ లను గెలిపించి తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మేము ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంతో పాటు పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా పట్టణంలో

మౌలిక సదుపాయాలను కల్పించడానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ముందుకు కదులుతామన్నారు.కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా అర్బన్ ప్రాంతాలకు రావాల్సిన నిధులు మంజూరు చేయాలని,వారి సహకారం అందించాలన్నారు.రాబోయే 3 సంవత్సరాల్లో ప్రజా పాలన ప్రభుత్వం మరింత ఉత్సాహంతో పని చేస్తుందని,

ఈ విజయంతో మరింత సంక్షేమం అభివృద్ధి, మౌలిక వసతులు తో పని చేస్తామన్నారు.మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి , పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కి ,ఏఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కి ధన్యవాదాలు తెలిపారు.ఎప్పటికప్పుడు మమ్మల్ని ఎన్నికలకు సమాయత్తం చేస్తూ వారు అప్రమత్తంగా వ్యవహరించారని,నేను ఇంచార్జి గా ఉన్న మహబూబాబాద్ లో అక్కడ 7 కి 7 మున్సిపాలిటీ లు



పార్టీని అభివృద్ధి ... ట్టారు.. ... కారంతో ... రు.9 వ ... ఓట్లతో

గెలిచిన మా అభ్యర్థులు భారీ మెజారిటీ తో గెలిచారన్నారు.హుస్నాబాద్ ప్రజలు మాకు 50 శాతం ఓట్లు ఇచ్చారని,బిఆర్ఎస్ కి 34 శాతం ఓట్లు ఇచ్చారని,బీజేపీ కి 9 శాతం ఓట్లు ఇచ్చారన్నారు.ఈ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ మొగుణ్ణి కొట్టి మొర మోర అనేలా చేశారు.. ఇక్కడికి వచ్చిన వారి ఇంచార్జీలు తప్పుడు ప్రచారాలు చేశారన్నారు.ఎన్నికల ప్రచారంలో మా నాయకత్వం ఇల్లిల్లు తిరిగి ప్రచారం చేశాం..ఎక్కడ రాజకీయ దుర్వినియోగం చేయలేదని,మేము హుస్నాబాద్ లో చేసిన అభివృద్ధి ప్రజా పాలన ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం చూసి ఓట్లు వేయండి అని చెప్పమన్నారు.శాసన సభ్యుడి నేతృత్వంలో హుస్నాబాద్

పట్టణం అభివృద్ధి చేస్తామని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం జరిగిందని,నాలుగు సీట్లు ఓడిపోవడం నాకు నిరాశ కలిగించింది.. 20 కి 18,20 స్థానాలు గెలుస్తామని అనుకున్నామన్నారు.ఇవి కార్యకర్తల ఎన్నికలు .. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పార్టీగా ఒక్కో మంత్రి నీ పార్లమెంట్ ఇంచార్జి గా బాధ్యతలను వేసుకున్నామని,ప్రతి పక్ష పార్టీలు వరుస ఓటములతో ఇబ్బందులు పడుతూ మాట్లాడుతున్నారన్నారు.

మేము ఎన్నికల్లో ప్రజాస్వామికంగా వ్యవహరించామన్నారు.మీ శాసన సభ్యుడు కరీంనగర్ లో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పోలీస్ జీపు నుండి గుంజుకొచ్చి అప్రజాస్వామికంగా వ్యవహరించారని,ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత బస్సు ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, రేషన్ కార్డులు పంపిణీ,సన్నబియ్యం,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, 75 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం,రైతు భరోసా, రైతు రుణమాఫీ ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 116 మున్సిపాలిటీ లు ఆరు కార్పొరేషన్ లలో మౌలిక సదుపాయాలు,జరగాల్సిన అభివృద్ధి పై రాజకీయాలకు అతీతంగా పరిపాలన అందిస్తామన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు ,నేను ఇంచార్జిగా ఉన్న మహబూబాబాద్ పార్లమెంట్ ధన్యవాదాలు తెలిపారు. ఈ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలిచిన కాంగ్రెస్ కౌన్సిలర్లు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## బాలికలు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

### -జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్

కొల్లాపూర్ ఫిబ్రవరి 13 : (విజన్ ఆంధ్ర) నేటి పోటీ ప్రపంచంలో బాలికలు కేవలం పుస్తక జ్ఞానంతో మాత్రమే కాకుండా సృజనాత్మకత, సమయస్ఫూర్తి, వివేకంతో కూడిన ఆలోచనలను అలవర్చుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ఏ. రమేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పెంట్లవెల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 10వ తరగతి విద్యార్థినుల కోసం నిర్వహించిన ఫేర్వెల్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే పదో తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితానికి తొలి మెట్టు వంటివని తెలిపారు. పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, మంచి మార్కులు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినులను కోరారు. ప్రతి బాలిక తనలోని ప్రతిభను గుర్తించి, సృజనాత్మకతను పెంపొందించుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశలోనే క్రమశిక్షణ, పట్టుదల, సానుకూల దృక్పథం అలవర్చుకుంటే లక్ష్య సాధన సులభమవుతుందని సూచించారు. కష్టకాలాల్లో నిరుత్సాహపడకుండా వాటిని అవకాశాలుగా మలుచుకుని ముందడుగు వేయగలిగిన వారే జీవితంలో రాణిస్తారని పేర్కొన్నారు. మహిళా విద్య సమాజాభివృద్ధికి కీలకమని పేర్కొంటూ, చదువుతో పాటు నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పెంట్లవెల్లి ఎంఈఓ, జిల్లా టెక్స్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, కేజీబీవీ ప్రత్యేక అధికారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్ కావేరి(నాగిళ్ల సుధాకర్)ఘనవిజయం

చిట్యాల ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర); చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో ట్రాన్స్ జెండర్ విజయం సాధించడం జరిగింది. మున్సిపాలిటీలో ఒకటవ వార్డు అభ్యర్థిగా బరిలోకి దిగిన ట్రాన్స్ జెండర్ నాగిళ్ల సుధాకర్ అలియాస్ కావేరి కాంగ్రెస్ సిపిఎం ఉమ్మడి అభ్యర్థి పై 103 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది అనంతరం మాట్లాడుతూ రాజకీయాలకు సంబంధం లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాను ఎన్నికలకు ముందు గ్రామస్తులకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాను వార్డులో ప్రతి ఆడబిడ్డ పెళ్లికి అలాగే వార్డులో ఆడబిడ్డ పుట్టిన 10116/- రూపాయలు ఇస్తానని అలాగే గ్రామంలో జరిగే జాతర ఉత్సవానికి 20వేల రూపాయలు మహాలింగేశ్వర స్వామి ఆలయం వరకు వీధిలైట్లు ఏర్పాటు చేస్తానని అన్నారు. గ్రామానికి సమీపంలో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి డంపింగ్ యార్డ్ ను అక్కడ నుండి వేరే ప్రాంతానికి తరలించే విధంగా కృషి చేస్తాను. ముఖ్యంగా వార్డులో తీవ్రంగా వేధిస్తున్న కోతుల బెడదల నివారించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. వార్డులో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలను అందేలా ప్రయత్నం చేస్తానని తనకు రాజకీయాలు అవసరం లేదని రాజకీయాలకతీతంగానే గ్రామ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు ఎమ్మెల్యే ఎంపీ మంత్రి తో కలిసి గ్రామ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేవిధంగా కృషి చేస్తానని తెలిపారు.



## హెల్మెట్ తప్పనిసరిగా



బంగారు పాల్యం ఫిబ్రవరి 13 విజన్ ఆంధ్ర ప్రతినిధి బంగారు పల్లె మండల వాహనదారులకు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు బంగారుపాళ్యం ఎస్సై కే ప్రసాద్ ప్రతి దిశక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని అలాగే వెనుక సీట్ లో ఉన్నవారు హెల్మెట్ పెట్టుకోవాలని అలాగే బంగారుపాళ్యం మండలం అత్యధిక జాతీయ రహదారి కలిగిన మండలమని ఈ మండలంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటుంటాయని కొంతవరకు నిబంధనల ప్రకారం ముఖ్యంగా మొగిలి ఘాట్ లందు అటు ఏమని శాఖ మా పోలీస్ శాఖ జిల్లా అధికారుల సూచనల మేరకు ప్రమాదాలను నివారించడం జరిగిందని అలాగే ద్విచక్ర వాహనదారులు ముఖ్యంగా చిన్నపిల్లలు 18 సంవత్సరాలలోబడిన వారికి వాహనాలు ఇవ్వరాదని దానివలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని తల్లిదండ్రులకు పత్రికాముఖంగా తెలియజేశారు ఎలిమెంట్ లేకుండా మండల పరిధిలోని పెట్రోల్ బంకుల్లోని యాజమాన్యులు ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పట్టరాదని ఆయన పెట్రోల్ బంక్ యజమానులకు సూచనలు ఇచ్చారు అలాగే మండల కేంద్రంలో జాతీయ రహదారిపై తోపుడు బండ్లు ద్విచక్ర వాహనాలు ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలవడంతో ట్రాఫిక్కు అంతరాయం కలుగుతున్నదని ట్రాఫిక్కును అంతరాయం కలగకుండా వాహనదారులు తోపుడు బండ్ల దారులు మాతో సహకరించాలని ఆయన తెలిపారు అలాగే మండల పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు ఏమైనా జరుగుతుంటే మాకు గ్రామస్తులు తెలియపరచాలని ఆయన కోరారు

## కూర్త జాతరకు అన్ని ఏర్పాట్లు

### -నేటి నుండి ఫిబ్రవరి 17 వరకు మహా జాతర

### -గంగా స్నానాలకు అనువైన ప్రదేశం(కూర్త)

### -ఈ ఆలయానికి 60యేండ్ల చరిత్ర

కాగజ్ నగర్ ఫిబ్రవరి 13(విజన్ ఆంధ్ర): కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో వార్ధ నది మధ్యలో తాటి పల్లి శివారులో శ్రీ శివ సిద్ధి హనుమాన్ ఆలయం (కూర్త )లో ప్రతి ఏడాది శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా జాతర నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి యేటా మహాశివరాత్రి సందర్భంగా మహారాష్ట్ర తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు వేల సంఖ్యలో తరలివస్తారు. ఎక్కడ లేని విధంగా (కూర్త) తాటిపల్లి ఆలయం రెండు నదుల మధ్యలో ఉండడం ఇక్కడి ప్రత్యేకత ఈ నదిలో పుణ్య స్నానాలు చెయ్యడానికి అనువైన ప్రదేశం జాతరకు వచ్చే భక్తులు పుణ్యస్నానం ఆచరించి గంగమ్మకు కొబ్బ రికాయ కొట్టి హనుమాన్ ఆలయంలో మొక్కులు తీర్చుకుంటారు.

**ఆలయ చరిత్ర**

కౌటాల మండలంలోని తాటిపల్లి శివారు లోని రెండు గంగల మధ్యలో శ్రీ శివసిద్ధి హనుమాన్ ఆలయం కలదు. ఈ ఆలయానికి దాదాపు 60 సంవత్సరాల చరిత్ర ఉశీది వార్దనది ఉధృతంగా ప్రవహిస్తున్నప్పుడు నదుల మధ్యలో హనుమాన్ విగ్రహం ప్రవాహంలో వచ్చి స్థిరంగా ఉన్న ప్రదేశంను కూర్త గా భక్తులు చెప్తుంటారు.పూర్వీకులు కథనం ప్రకారం మహారాష్ట్ర కి ఏండ్ల బండ్లలో వెళ్లి కి వెళ్లి వస్తున్న తరుణంలో గంగా ప్రవాహం ఒక్క సారి పెరిగగా ఏండ్ల బండ్లలో ఉన్న వారు అందరు ఒక్క సారిగా,భయందోళనకు గురై, శ్రీ హనుమాన్ స్వామి(కూర్త)కి నీటి ప్రహాహం పెరుగుతుంది కాపాడమని కోరడం జరిగింది కొద్ది క్షణంలోనే నీటి ప్రవాహం స్థిరంగా ఉండి ఏండ్ల బండ్లు అన్ని ఒడ్డుకు చేరిన తరువాత గంగా ఒక్క సారి నీటితో నిండి పోయింది హనుమాన్ స్వామి (కూర్త) మహిమలను తలుచుకొని భక్తులు అప్పటి నుండి రెండు నదుల మధ్యలో (కూర్త)లో (జాతర) నిర్వహించడం జరుగుతుంది

**జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారు.**

60 యేండ్లుగా ఏటా మహాశివ రాత్రి మాసంలో జాతర మహోత్సవంలో తెలంగాణ, మహారాష్ట్ర నుండి ఈ జాతరకు వేల సంఖ్యలో భక్తులు జాతరకు వచ్చి మొక్కుతారు. భక్తులు ఇచ్చిన కానుకలతో ఆలయం అభివృద్ధి చెందింది.నేటి తో గటస్థాపనతో జాతర మొదలై ఫిబ్రవరి మహాశివరాత్రి రోజున అభిషేకం, గంగా హారతి మరియు ప్రతి రోజు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఈ జాతర రోజు మహారాష్ట్ర నుండి ప్రత్యేక నాటిక బృందంతో "ఘాస్" అనే నాటిక ప్రదర్శన నిర్వహించడం జరుగుతుంది ఫిబ్రవరి 17వ తేదీన గోపాల కాలతో జాతర ముగుస్తుంది.



**సంప్రదాయల వారీగా మొక్కులు**

తాటిపల్లి(కూర్త) హనుమాన్ ఆలయంలో తెలుగు మరాఠా ప్రజలు సాంప్రదాయ నిలయంగా మారింది ఇక్కడ జరగబోయే జాతరకు వార్ద నది అవతల ఒడ్డున ఉన్న మహారాష్ట్ర భక్తులు వారి సంప్రదాయల వారీగా మొక్కులు చెల్లించుకుంటారు. ఈ జాతర లో భజన కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో జరుగుతాయి.

**దిన దినం అభివృద్ధి**

ఈ ఆలయం దిన దినం అభివృద్ధి చెందుతుంది. భక్తులు ఇచ్చిన కానుకలతో దాతల, కమిటీ సభ్యుల సహకారం తో ఈ ఆలయం రోజు రోజు అభివృద్ధి చెందుతుంది.

**ఈ ఆలయాన్ని ప్రభుత్వం గుర్తించాలి**

తాటి పల్లి నుండి కుర్తా కు పోవాలంటే గంగా ను దాటి పోవాల్సి ఉంటది దీనికి సరిఅయిన రోడ్డు లేక వాహనాలు ఆలయం వద్దకు పోవు వెళ్ళాలి అంటే గంగా లో ఉన్నా ఇసుక మెట్టలను దాటి పోవాల్సి ఉంటది ప్రతి సంవత్సరం ఆలయ నిధులతో తాత్కాలిక రోడ్డు నిర్మాణం చేప్పట్టే వారు ఈ సంవత్సరం ఆలయం లో నిధులు లేక రోడ్డు వెయ్యలేదు. ప్రభుత్వం సహాయం అందించి రోడ్డు మంజూరు చేసే చూడాలి



ఎల్ములే దత్తు కమిటీ సభ్యులు

**బస్సు సౌకర్యం కల్పించాలి**

చాల పురాతన చరిత్ర కలిగిన, సహజ సిద్ధంగా వార్ధా నది లో వెలిసిన శ్రీ సిద్ధి హనుమాన్ విగ్రహం ఉంది. భక్తులు శివరాత్రి రోజు అధిక సంఖ్యలో తరలి వస్తుంటారు, కానీ మా గ్రామానికి రోడు సౌకర్యం ఉన్నా కూడా ఇప్పటి వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదు. కనీసం జాతర సందర్భంగా భక్తులు వస్తుంటారు. కాబట్టి ప్రభుత్వం, అధికారులు చొరవ తీసుకొని బస్సు సౌకర్యం కల్పిస్తారని ఆలయ కమిటీ సభ్యులం కోరుతున్నాము.



భద్దే విజయ్ భక్తుడు తాటిపల్లి